ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephones : 74212, 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

122550

తనబడడం లేదు

రావూరి కొయిలదాసు ప్రసాద్. వయస్సు 17 సంవత్సరాలు. దిసదాబూ నీ కోసం అమ్మ చెంగటా తిరుగుతూ బోతున్నది. దీనికోసం మేము ప్రతి రోజూ ఎదురుచూస్తున్నాము. నా అరోగ్యంకూడ ఏమీబాగా లేదు. దీనుక్కడి వున్న వెంటనే మాకు తెలియపరిస్తే నేను స్వయంగా వస్తాను. ఈ బాలుని జాడ తెలిపినవారికి రు. 1116/. బహుమతి ఇవ్వబడును.

రావూరి సుబ్బయ్య, కంట్రాక్టర్, కొత్తపాల్యంపాడు, బమ్మంబిల్లా

సంపుటి 13 :: సంచిక 142 | విజయవాడ, నవంబరు 14, 1972 మంగళవారం | 6 పేజీలు :: 18 పైసలు Inclusive of Excise Duty

ముల్కీ సమస్యపై చర్చలరంగం మరొకసారి ఢిల్లీకి మార్పు

ముఖ్యమంత్రి పి. వి. ఢిల్లీ ప్రయాణం : నేడే సుబ్బారెడ్డితో సహా ఆరుగురు మంత్రులు కూడా పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 13—

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటి ఉదయం ఇక్కడి నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళడంతో ముల్కీ నిబంధనల సమస్యపై సంప్రతింపుల రంగం మరొకసారి ఢిల్లీకి మారింది.

నేటి సాయంత్రం కార్మిక శాఖ మంత్రి శ్రీ అంజయ్య ఢిల్లీకి బయలుదేరి వెడుతున్నారు. కాగా, ఉప ముఖ్యమంత్రి శ్రీ పి.వి. సుబ్బారెడ్డి, మరి అయిదుగురు మంత్రులు కూడా చర్చలలో పాల్గొనేందుకు రేపు ఉదయం బయలుదేరి వెడతారు.

రేపు ఢిల్లీ వెళ్ళే ఇతర మంత్రులు- శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, పి. జనారెడ్డి, భావంతరావు, వెంగళరావు, రాజారాం.

ఢిల్లీకి రంగం మారడం ఇది రెండవ సారి. గత వారం రోజులుగా ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు ఆంధ్ర, తెలంగాణాల లోని విభిన్నాభిప్రాయాలుగల పెద్దమందితో చర్చలు జరిపారు. స్థూలమైన అభిప్రాయం రూపొందించడానికి ప్రయత్నించారు. కాని, ముల్కీ నిబంధనల అమలుపై ఆంధ్ర, తెలంగాణాల మధ్య అభిప్రాయాలుతీవ్రంగా కనబడేసాయి. ఉభయ ప్రదేశాలవారు మొండి పెట్టుధరులను అనుసరించడంలో ఈ పరిణామం వచ్చింది.

ముఖ్యమంత్రి గతరాత్రి తన మంత్రివర్గ సహచరులతోను, 1956 పెద్దమనుషుల ఒప్పందంపై సంతకాలు చేసినవారిలో ఒకరైన డాక్టర్ బి. గోపాలరెడ్డితోను చర్చలు జరిపారు.

వివిధ వర్గాలవారు వెలిబుచ్చిన అభిప్రాయాలను ముఖ్యమంత్రి ప్రధానికి, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి తెలియజేసి, ఈ విషయంలో తుది నిర్ణయం చేసే బాధ్యతను ప్రధానికి విడిచిపెట్టవచ్చునని అనుకుంటున్నారు.

ఇవాళ ఉదయం ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఢిల్లీ బయలుదేరడానికి ముందు కొంతమంది మంత్రులతో సంప్రతింపులు జరిపారు.

ఆత్మాహుతికి అమృతరావు నిర్ణయం

ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా

హైదరాబాద్, నవంబర్ 13— ముల్కీ నిబంధనలను రద్దుచేయాలని లేదా ఆంధ్రప్రదేశ్‌ను విభజించాలని కోరుతూ, డిసెంబర్ ఒకటవ తేదీన న్యూఢిల్లీలో ప్రధాని నివాస గృహం ఎదుట 'ఆత్మాహుతి చేసుకొనడానికి నిర్ణయించుకున్నట్లు తెలియజేస్తూ గుంటూరు గాంధి మిషన్ సంస్థాపకుడు శ్రీ టి. అమృతరావు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి నేటి ఉదయం ఒక టెలిగ్రాం పంపారు.

లోకసభలో ఇద్దరు కొత్త సభ్యుల ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, నవంబర్ 13— లోకసభకు ఇటీవల జరిగిన రెండు ఉప ఎన్నికలలో గెలుపొందిన సభ్యులు నేడు ప్రమాణస్వీకారం చేశారు మైసూర్‌లోని మాండ్యా నియోజక వర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి చిక్కలింగెష్ అహమ్మదాబాద్‌నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ పుజుపోత్తంచోలంకర్‌లు ఎన్నికైనారు.

శ్రీ డి. పి. ధార్

న్యూఢిల్లీ, నవంబర్ 13— ప్లానింగ్ మంత్రి శ్రీ డి. పి. ధార్ నేడు రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఇటీవల జమ్మూ-కాశ్మీర్ అసెంబ్లీ నుంచి రాజ్యసభకు ఎన్నికైనారు.

ప్రధాని జోక్యానికి ఆంధ్ర ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 13—

ముల్కీ నిబంధనలు చెల్లుతాయని సుప్రీంకోర్టుతీర్పు దృష్ట్యా ఏర్పడిన సంక్షోభం పరిష్కారానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వ్యక్తిగత శ్రద్ధాసక్తులను ప్రదర్శించాలని ఆంధ్ర ప్రాంతానికి చెందిన 22 మంది పార్లమెంటు సభ్యులు నేడు కోరారు.

ఆంధ్రప్రాంతం పార్లమెంటు సభ్యులు సంయుక్తంగా ప్రధానికి లేఖ వ్రాస్తూ పరిస్థితి త్వరితగతిన క్షీణిస్తున్నదని, రాష్ట్ర స్థాయిలో పరిష్కారం సాధ్యపడయ్యే అవకాశాలు కన్పించలేవని తెలిపారు.

ఒక వారంరోజుల క్రితం ఢిల్లీలో పంప్రతింపులు తరువాత ఉభయ ప్రాంతాల నాయకులు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని ఆంధ్రప్రదేశ్ పరిధిలోనే కనుగొనాలని ప్రధాని సూచించారు.

"కొందరు రెచ్చగొట్టే" ప్రసంగాలు చేయడం ద్వారా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడడం దురదృష్ట కరమని, ఆంధ్ర ఎం. పి. లు పేర్కొన్నారు. కొందరు దార్శత గలవారు తీవ్రవాద దృక్పథాన్ని వ్యక్తపరుస్తూ పత్రికలకు ప్రకటనలు చేయడంద్వారా పరిస్థితి మరింతగా దిగజారిందని వారు వివరించారు.

ఈ సమస్య పరిష్కారంలో ఎక్కువ జాప్యం చేయడం మరింత విద్వేషాలకు దారితీయగలదని సమగ్ర రాష్ట్ర పరిధిలో సంతృప్తికర పరిష్కారం అవకాశాలను చెజారిపోగలవని వారు తమ సందేహాలను వెల్లడించారు.

తాము ఆంధ్ర ప్రాంతంలో జన్మించామని, తమ రాజధాని నగరంలో రాష్ట్రంలో మూడింట రెండువంతులు ఉనికిగల ఆంధ్ర ప్రాంతం వారికి ఇతరులతోపాటు సమాన అవకాశాలు, సమన్యాయాలు పొందేలా ఎట్టి పరిష్కారం ఆ ప్రాంతం ప్రజలను సంతృప్తి పరచడంలేదని ఆంధ్ర ఎం. పి.లు వివరించారు.

హైదరాబాద్ నగరంలో వచ్చే అదాయాన్ని జంటనగరాల అభివృద్ధికి, మొత్తం రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల ప్రగతికి వినియోగించాలని ఆంధ్ర ప్రాంతం ప్రజలు అభిప్రాయ పడుతున్నారని వివరించారు.

తెలంగాణా ప్రాంతంలో సోదరులకు సమానత కిష్ట్రత్తిలో ఉద్యోగావకాశాలు కలుగజేయడానికి తాము వ్యతిరేకం కాదని వివరించారు.

ప్రాంతీయ హక్కుల రక్షణం కొనసాగింపు. తెలంగాణా ప్రాంతీయ సంఘం ఏర్పాటు సమగ్ర రాష్ట్రం భావసమైక్యతకు దోహదకరంగా లేదని వివరించారు.

వాస్తవానికి మొత్తం రాష్ట్రంలో దుర్బలత కి గురిఅవుతున్న ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాల త్వరితగతి ఆర్థికాభివృద్ధికి దోర్లను ఏర్పాటు చేయాలని ఆంధ్ర ప్రాంతం ఎం. పి.లు సూచించారు.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జయంత్యుత్సవం సందర్భంగా ప్రధాని ఇందిరా గారిది వ్యాసం

రెండవ పేజీలో.

పట్టణ ఆస్తుల పరిమితి బిల్లు

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబర్ 13— పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి బిల్లును కేంద్రం రూపొందిస్తున్నది. ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ఆ బిల్లును ప్రవేశపెట్టాలని భావిస్తున్నట్లు నేడు లోకసభలో ప్రాతఃపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వం తెలియజేసింది.

ప్రధానితో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుల భేటి

ముల్కీ సమస్యపై

న్యూఢిల్లీ, నవంబరు 13— ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు డాక్టర్ రాజ్ బహదూర్‌గౌడ్, శ్రీ వె. వి. కృష్ణారావు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో ముల్కీ సమస్యను గురించి చర్చించారు.

ఈ సమస్యకు ఎట్టి జాప్యం లేకుండా పరిష్కారం కనుగొనాలని వారు కోరారు.

కమ్యూనిస్టు నాయకులు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్, శ్రీ కె. సి. పంత్‌లను కూడా కలుసుకొన్నారు.

1970 లో హైకోర్టు ముల్కీ నిబంధనలు చెల్లగలవని ప్రకటించినప్పటికి ఇప్పటికి ఏమీ తేడాలేదని కమ్యూనిస్టు నాయకులు కేంద్ర నాయకులకు వివరించారు.

అప్పటికి, ఇప్పటికి వున్న వ్యత్యాసం ఒక్కటేనని. ప్రగతిశీల వర్గంకు స్వార్థపర వర్గాలు, మాస్వాములు వ్యతిరేకమని పేర్కొన్నారు.

విదేశీ పెట్రోల్ కంపెనీలు జాతీయం చేసే సమస్య

న్యూఢిల్లీ, నవంబరు 13— ఇండియాలోని మూడు విదేశీ పెట్రోల్ కంపెనీల జాతీయరణ సమస్య అలాగే వున్నదని, అన్ని అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ గోఖలే నేడు రాజ్యసభలో చెప్పారు.

దక్షిణ కొరియా నాయకులతో హైగ్ చర్చలు

సియోల్, నవంబర్ 13— అమెరికన్ అధ్యక్ష కార్యాలయం దూత జనరల్ అలెగ్జాండర్ హైగ్ దక్షిణ వియత్నాం నాయకులతో చర్చలు జరుగించుకొని తిరిగి వాషింగ్టన్ వెడుతూ పర్యటలో ఇక్కడ నిన్న రాత్రి ఆగారు.

ఈరోజుఉదయం హైగ్ దక్షిణకొరియన్ నాయకులతో చర్చలు జరపగలరని ప్రెసిడెంట్ కార్యాలయంనుంచి ప్రకటన వెలువడింది.

శ్రీ పి. వి. నరసింహారావు



స్వీడన్ విదేశాంగ మంత్రి శ్రీ క్రిస్టర్ విక్‌మన్ న్యూఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ గిరితో ముచ్చటిస్తున్నప్పటి చిత్రం. రాష్ట్రపతికి ఎడమ ప్రక్క స్వీడిష్ రాయబారి శ్రీ కౌంట్ ఎగ్బెర్ట్ లెవెన్ హాప్‌ను కూడా ఫొటోలో చూడవచ్చు

వివిధ ఆంధ్ర పట్టణాలలో విద్యార్థుల సామూహిక నిరాహార దీక్షలు

ముల్కీ సమస్యా పరిష్కారాని కోరుతూ హర్తాళ్‌లు, ఊరేగింపులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గన్నవరం, నవంబరు 13— కృష్ణాజిల్లా గన్నవరంలో ముల్కీ నిబంధనలకు విరవనగా నేడు విద్యార్థుల అస్వార్థాన సంపూర్ణ హర్తాళ్ జరిగినది.

ఆర్. టి. సి. బస్సులు ఏలూరు డిపోకు చెందిన విజయవాడ నైట్‌హాల్ట్ బస్సులను మాత్రం విద్యార్థులు వెళ్ళనివ్వలేదు. ఏలూరు నుంచి వచ్చిన బస్సులను వెనక్కు పంపి, ఆ బస్సులలోని ప్రయాణికులను లారీలలో పంపుతూ విద్యార్థులే దగ్గరవుండి ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా చూశారు.

విజయవాడ, నూజివీడు, చేబ్రోలు, ఉయ్యూరు ప్రాంతాలకు వెళ్ళే ఆర్.టి.సి. బస్సులను పూర్తిగా నిలిపివేశారు.

లాంగ్‌రూట్ ఎక్స్‌ప్రెస్‌లు మాత్రమే నడుస్తున్నాయి.

స్థానిక వి.కె.ఆర్. కాలేజి విద్యార్థులు నేడుకూడా రిలే నిరాహారదీక్షను కొనసాగించారు.

స్థానిక బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని నేడు తమ స్కూలుకు సెలవు ప్రకటించినట్టు తెలియచున్నది.

గన్నవరంలోని స్టేట్‌బ్యాంకి కార్యాలయాన్ని నేటి సంపూర్ణ హర్తాళ్ సందర్భంగా విద్యార్థుల కోర్కెంమేరకు మూసివేశారు.

స్థానిక భూమి తనఖా బ్యాంకి కార్యాలయాన్నిమూసివేయించిన పిదప విద్యార్థులు గుంపులు. గుంపులుగా జూడిషియల్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేట్ కార్యాలయానికి దానిని కూడా మూయివలసినదిగా విజ్ఞప్తి చేయడానికి వెళ్ళారు.

వీరవల్లి

గన్నవరం తాలూకా వీరవల్లి విద్యార్థులు ముల్కీ నిబంధనలకు విరవనగా విరవధిక సమ్మె చేస్తున్నారు.

ఈ విద్యార్థులు కాకినాడ — తిరుపతి ప్యాసింజర్ రైలును 1.45 గంటలపాటు నిలిపివేశారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను వీరు తగలేసి, దగ్ధంచేశారు.

దావాజీగూడెం అప్పర్ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయిని, అత్కూరు, ఉయ్యూరు, పాఠశాలల విద్యార్థులు విరవధిక సమ్మె చేస్తున్నారు.

నెల్లూరులో రైళ్ళ నిలిపివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, నవంబరు 13— మొన్న ఇక్కడి రైలు స్టేషన్‌లో ఉదయం 12 గంటలకు విద్యార్థులు టూటూనగర్ ఎక్స్‌ప్రెస్‌ను అర్ధగంటసేపు నిలిపివేశారు. ముల్కీ నిబంధనలు రద్దుకావలెనని పెద్దిరెడ్డి వారు తిరుపతి వెళ్ళే ప్యాసింజరు రైలు ప్రయాణీకులకూ ఆరగంటసేపు నిలిపివేశారు. ప్యాసింజర్లకు ఎలాంటి అటంకాలు లేకుండా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. వి. ఆర్. కాలేజీని నిరవధికంగా మూసివేశారు. విద్యార్థులు సమ్మెను కొనసాగించడానికే తీర్మానించారు.

హర్తాళ్ ప్రశాంతంగా జరిగినది.

ఒంగోలు బంద్

ఒంగోలు, నవంబరు 13— ముల్కీ నిబంధనల రద్దును కోరుతూ పట్టణ బంద్ కార్యాచరణ సమితి విజ్ఞప్తిమేరకు నేడు "ఒంగోలు బంద్" జయప్రదంగా జరిగినది.

ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, వ్యాపార సంస్థలు, పాఠశాలలు, కాలేజీలు, కాఫీహోటళ్ళు, టీ బంకులు, కూరగాయల మార్కెట్టు, లాండ్రీలు, బార్బర్ షాపులు అన్నింటిని మూసివేశారు. రిక్షాలు కూడా తిరగలేదు. వీరులన్నీ నిర్మానుష్యంగా పుండి పౌర జీవితమంతా స్తంభించిపోయింది.

వినుకొండ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వినుకొండ, నవంబర్ 13— గుంటూరు జిల్లా వినుకొండ జూనియర్ కాలేజి విద్యార్థులు ముల్కీ నిబంధనలు రద్దు అయ్యేవరకు రిలే నిరాహారదీక్షలను నేడు ప్రారంభించారు.

భీమవరంలో విద్యార్థుల రిలే నిరాహార దీక్ష

భీమవరం, నవంబరు 13— ముల్కీ నిబంధనలవల్ల విరవనగా సమ్మెచేస్తున్న స్థానిక డి. ఎన్. ఆర్. కాలేజి విద్యార్థులు ఏన్ని రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు.

తాలూకా ఆఫీసు గేటువద్ద నలుగురు చొప్పున నిరాహార దీక్ష చేస్తున్నారు.

నేడు శ్రీయుతులు వసంతకుమార్, చావలి రాజేంద్రప్రసాద్ యజ్ఞనారాయణ నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు.

తుని

తుని, నవంబరు 13— ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా ఇక్కడ శ్రీ పావచ్చ కొత్త, శ్రీ రాజేశ్వరరావు తాలూకా ఆఫీసు ఎదుట రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు.

స్థానిక కొనసమధ్యారాలు శ్రీమతి ఎన్. విజయలక్ష్మి, విద్యార్థులు అహింసాత్మకంగా ఆందోళన చేస్తున్నందుకు వారిని అభినందించారు.

45 ఎక్స్‌ప్రెస్‌ను విద్యార్థులు నేడు గంటన్నర సేపు నిలిపివేశారు.

విద్యార్థులు ఆంధ్ర మంత్రులు రాజీనామా చేయాలని కోరుతూ వినాదాలు చేశారు.

"దేశ ఆర్థిక రంగంలో ఆశావహమైన సూచనలు"

కానవస్తున్నట్టు రాజ్యసభలో మంత్రి శ్రీ వై. బి. చవాన్ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 13— పారిశ్రామికోత్పత్తిలో పెరుగుదల, కడచిన పక్షం రోజులుగా కొనుగోళ్ళ ధరల తగ్గుదల, 1972 అక్టోబర్‌తో ముగిసే కడకటగా పుండే నీజనులో డబ్బు నెంపాదిగా వుట్టడం— ఆర్థిక రంగంలో కొన్ని ఆశావహమైన సూచనలని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

దేశంలో ప్రస్తుతపు పరపరల పరిస్థితి గురించి ఆయన ఒక ప్రకటన సభలో చదివారు.

"ఉదాసీనతనుగాని, ప్రమత్తతనుగాని స్థానంలేదు" అని అన్నారు. వచ్చే కొలది మాసాలపాటుఉత్పత్తి,ధరనరంధోరణులను జాగ్రత్తగా గమనించవలసి వుంటుందని, అవసరమైనప్పుడు వాటి సంబంధంగా కొన్ని నివారణ చర్యలు తీసుకోవలసి వుంటుందని శ్రీ చవాన్ అన్నారు.

తమిళనాడు అసెంబ్లీ వచ్చే నెల అయిదువరకు వాయిదా — స్పీకర్ చర్య

మద్రాసు, నవంబరు 13—

సభను రద్దుచేసి, డి. ఎం. కె. తిరిగి ఎన్నికలకు సిద్ధం కావాలన్న తన సూచనను ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తిరస్కరించడంతో స్పీకర్ శ్రీ కె. ఎ. మధిఅళగన్ తమిళనాడు అసెంబ్లీ సమావేశాన్ని డిసెంబర్ అయిదు వరకు వాయిదా వేశారు.

డి. ఎం. కె. లో చీలికవల్ల ఏర్పడిన రాజకీయ సంక్షోభం మధ్య నేడు ప్రారంభమైన సమావేశం ఒక గంట తరువాత మధ్యంతరంగా వాయిదాపడింది.

డి.ఎం.కె. పార్టీనుంచి సస్పెండ్ చేయబడి చేదు పార్టీ నెలకొల్పిన శ్రీ ఎం. జి. రామచంద్రన్ ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకునగా, "అసాధారణ పరిస్థితికి అసాధారణ పరిష్కారం" కనుగొనాలని స్పీకర్ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి సూచించారు. శాసనసభను రద్దు చేసి ఎన్నికలు జరిపాలని ఆయన కోరారు.

తనకు సభలో మెజారిటీ వున్నదని, ప్రజల విశ్వాసం వున్నదని, 1976 లో ఎన్నికలలో నిలిచి తమ పార్టీ తిరిగి విజయం పొందుతుందని శ్రీ కరుణానిధి తమ సమాధానంలో చెప్పారు.

స్పీకర్ సూచనను పరిశీలించడానికి ముఖ్యమంత్రికి వ్యవధినివ్వాలన్న ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ పొన్నప్పనాడార్ సూచనను స్పీకర్ అంగీకరించారు.

స్పీకర్ సభను వాయిదా వేసి, తమ గదిలోనికి వెళ్ళారు

స్పీకర్‌ను తొలగించాలని కోరే ఒక తీర్మానానికి ప్రభుత్వ పార్టీవారు నోటీస్ ఇచ్చి వున్నారు. స్పీకర్ ఆ నోటీస్ తనకు అందినట్టు సభలో ప్రకటించారు.

ఈ నోటీస్ పరిశీలన రేపు జరుగుతుందని మొదట స్పీకర్ ప్రకటించారు.

అయితే, శ్రీ రామచంద్రన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌తో పరిస్థితి మారిపోయింది. సమావేశం వాయిదాను స్పీకర్ చేసిన నిర్ణయం సభికులను విస్మయపరచింది.

శ్రీ రామచంద్రన్ తమ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌లో ప్రభుత్వ పార్టీ సభలో మెజారిటీ, ప్రజల విశ్వాసం కోల్పోయినందున అధికారం కొనసాగించడానికి వీలు లేదని పేర్కొన్నారు.

శ్రీ రామచంద్రన్‌ను కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ తంగమణి బలపరచారు.

పాయింట్ ఆఫ్ ఆర్డర్ పరిశీలనేనని పేర్కొంటూ శ్రీ కరుణానిధి స్పీకర్‌తో తనకు వున్న 20 ఏళ్ళ అనుబంధం పురస్కరించుకుని, సభను రద్దు చేసి తిరిగి ఎన్నికలు జరపడానికి గవర్నర్‌కు సలహా ఇవ్వవలసిందిగా తాను ముఖ్యమంత్రికి సూచిస్తున్నానని స్పీకర్ చెప్పారు.

సభలో మెజారిటీ వున్నప్పటికి డి. ఎం. కె. లో చీలిక సభ వెలుపల ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా తిరిగి ఎన్నికలు జరపడం మంచిదని స్పీకర్ చెప్పారు.

1971 లో ఒక సంవత్సరం ముందుగానే ఎన్నికలు జరపడం దీనికి ఉదాహరణగా తీసుకోనవచ్చునని స్పీకర్ అన్నారు.

రాష్ట్రంలో ఏర్పడిన అసాధారణ పరిస్థితి గురించి ఆయన చెప్పారు.

శ్రీ కరుణానిధి సమాధానం తరువాత ఇప్పటి వరకూ మాట దృష్ట్యా శాసనసభ సమావేశాలు జరిగితే బయట పరిస్థితిగురించి చెప్పడానికి అవకాశం లేదని. అందువల్ల సభను వాయిదా వేయడం అవసరమని పాతకాంగ్రెస్ సభ్యుడు శ్రీపొన్నప్పనాడార్ సూచించారు.

మంత్రివర్గానికి ప్రజల మద్దతు వున్నదా అని శ్రీ రామచంద్రన్ ప్రశ్నకు జవాబు లేదని శ్రీ మధిఅళగన్ అన్నారు. ఆయన శ్రీ నాడార్ సూచనను ఆమోదించారు.

శ్రీ కరుణానిధి తమ సమాధానంలో ప్రతిపక్షం తెచ్చిన అవిశ్వాసన తీర్మానంపై చర్చ సందర్భంలో ప్రభుత్వం బలం తెలుస్తుందని చెప్పారు.

ఇప్పుడే ఎన్నికలలో పోటీచేయడానికి మీరు సిద్ధంగా వున్నారా అని శ్రీ రామచంద్రన్ ప్రశ్నించారు. శ్రీ కరుణానిధి జవాబు చెప్పలేదు.

అసెంబ్లీ సమావేశం కాగానే స్పీకర్ తొమ్మిదినుంచి అన్నా డి. ఎమ్. కె. సభ్యులకు స్థానాలు కేటాయించారు. అయిదు నిమిషాలు ముందుగానే సభలోనికి వచ్చిన శ్రీ ఎమ్. జి. ఆర్. తమ పూర్వ సహచరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటి వరుసలో తమ స్థానంలో ఆసీనులయ్యారు.

తరువాత స్పీకర్ తొలగింపుకు సంబంధించిన నోటీసు ప్రస్తావన వచ్చింది.

నోటీస్ తనకు అందినదని, ఇంకొక నిమిషంకూడా స్పీకర్‌గా వుండడానికి తన అంతరాత్మ అంగీకరించడంలేదని అందువల్ల నోటీసు పరిశీలన రేపే జరగాలని నిర్ణయించానని స్పీకర్ చెప్పారు.

డి.ఎం.కె. లెజిస్లేచర్ పార్టీ సమావేశం

శాసనసభ సమావేశాలను స్పీకర్ శ్రీ మధిఅళగన్ అర్థంతరంగా వాయిదా వేయడంవల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించడానికి డి. ఎం. కె. లెజిస్లేచర్ పార్టీ అత్యవసర సమావేశం నేటి రాత్రికి ఏర్పాటుచేశారు.

"పరిస్థితి స్పష్టమైనది" అని శ్రీ కరుణానిధి విలేకరులతో వ్యాఖ్యానించారు.

డి. ఎం. కె. మిత్ర పార్టీల సభ్యులు కూడా సమావేశంలో పాల్గొంటారని అయన చెప్పారు.

ఖాళీగా వున్న గ్యాలరీలు

నేడు తమిళనాడు అసెంబ్లీలో ప్రేక్షకుల గ్యాలరీలు నిర్మానుష్యంగా వున్నాయి.

స్పీకర్ గ్యాలరీలో అన్నా డి. ఎం. కె. అనుయాయులు శ్రీ కె. ఎ. కృష్ణస్వామి, శ్రీ బాలదండాయుధం పిళ్ళై (కమ్యూనిస్టు పార్టీ) మాత్రం వున్నారు.

కథాము తు విజ్ఞప్తి

నవంబర్ 15 వ తేదీ జరిగే బంద్‌లో పాల్గొనవలసిందిగా అఖిల భారత వ్యవసాయ దారుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎమ్. కథాముత్తు తమిళనాడు రైతులకు విజ్ఞప్తి చేశారు.

15 వ తేదీ బంద్‌లో పాల్గొన వలసిందిగా హిందు మజ్దూర్ సభ తమిళనాడు కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం తమ యూనియన్ అనుబంధ సంస్థలకు, సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

వి. యస్. ఆర్. కాలేజి.
తెనాలి

ది. 15—11—72 న ఉదయం గం. 10 లకు కాలేజి తిరిగి తెరవబడును.

ప్రిన్సిపాల్

1972 నవంబర్ 14 మంగళవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర కార్తీక శుద్ధ అష్టమి
అష్టమి: రా॥ 10–34 ధనిష్ట: రా॥ 1–43
శేష వర్జ్యం: ఉ॥ 8–41 వరకు

• • • •

1972 నవంబర్ 15 బుధవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర కార్తీక శుద్ధ నవమి
నవమి: రా॥ 10–02 శతభిషం: రా॥ 1–41
వర్జ్యం: ఉ॥ 8–53 నుంచి 10–41 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

మరి చర్చలు ఎంతకాలం?

ముల్కీ. నాన్ ముల్కీ సమస్యకు సంబంధించిన చర్చలు హైదరాబాదులో ప్రారంభమై ఢిల్లీకి మారినాయి. ఢిల్లీ నుంచి తిరిగి హైదరాబాద్‌కు మారినాయి. ఇప్పుడు తిరిగి హైదరాబాద్‌నుంచి ఢిల్లీకి మారినాయి. కనీసం ఇప్పుడైనా ఒక పరిష్కారం సుదరగలదో, లేదో తెలియదు.

ఈ లోపున రాష్ట్రంలో ఉద్రేకాలు పెరుగుతున్నాయి; ఉభయ ప్రాంతాలలో పట్టుదలలు కూడా పెరుగుతున్నాయి. ఇది వరలో తమకు ప్రత్యేక రాష్ట్రం రావాలని తెలంగాణావారు ఆందోళనచేసినట్టు, ఇప్పుడు ఆంధ్రప్రాంతంవారు ఆందోళనను ప్రారంభించగల సూచనలు పొటకరిస్తున్నాయి.

ఇప్పటివరకు జరిగిన చర్చల బోరణిని బట్టి ఉభయ ప్రాంతాల నాయకుల మధ్య ఒక పరిష్కారం మరి సాధ్యం కాదన్నట్టు అనుమానించవలసి వస్తున్నది. అయినప్పుడు కేంద్ర ప్రభుత్వ నాయకులు, ప్రత్యేకించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పరిష్కార సాధన బాధ్యతను స్వయంగా పైన వేసుకొనక తప్పదన్నట్టు తోస్తున్నది.

మేము ఇదివరలో కూడా పేర్కొన్నట్టు, యాభై ఏళ్ళనాడు నిజాం నవాబు ప్రకటించిన ముల్కీ నిబంధనలను యథాతథంగా అమలు పరచడం న్యాయం కాబోదు. అందువల్ల నాన్–తెలంగాణావారు తమ రాష్ట్ర రాజధానిలోనే రెండవ తరగతి పౌరులు కావలసి వస్తుంది. ఇంతేకాక, హైదరాబాదులోని రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగార్హత వారికి లేకుండాపోతుంది.

పోతే, అసలు ముల్కీ నిబంధనలను ఏ రూపంలోను అమలుపరచరాదనడమైనా భావ్యం కాబోదు. ఉద్యోగాల విషయంలో తమకు పూర్తి న్యాయం జరగడం లేదని తెలంగాణావారు నమ్ముతున్నారు, "మీ నమ్మకానికి ఆధారంలేదు" అని చెప్పడంవల్ల ప్రయోజనం లేదు. "మీవి లేనిపోని భయసందేహాలు" అని చెప్పి కూడా ప్రయోజనం లేదు. అందువల్ల వారి అనుమానాలను, భయసందేహాలను తొలగించడానికి సమష్టి క్షేమానికి భంగం కలగని మేరలలోపల చేయదగు సమస్తాన్ని చేయాలి

ఉభయ ప్రాంతాలకు క్షేమదాయకమైన, సంతృప్తికరమైన పరిష్కారం హైదరాబాద్‌లోనే మరి సాధ్యం కాదని దాదాపు పూర్తిగా స్పష్టపడినందున కేంద్ర ప్రభుత్వ నాయకులు "మీలో మీరే ఏదో సర్దుబాటు చేసుకోండి" అని మరి చెప్పబోరనే ఆశిస్తున్నాము. మరొకసారి శ్రీ చవాన్‌ను, లేదా మరొక నాయకుని హైదరాబాదుకు పంపించబోరని కూడా ఆశిస్తున్నాము. రెండు, మూడు రోజుల లోపలనే, కనీసం ఈ వారం తిరగక ముందే, వివేక పూరితమైన ఒక పరిష్కారాన్ని కేంద్ర ప్రభుత్వ నాయకులు, ప్రత్యేకించి శ్రీమతి ఇందిరా గాంధి తప్పక కనుగొనాలి.

ప్రస్తుత సమస్యను పోలిన దానిలో అందరిని, అన్ని వర్గాల సంతృప్తిపరచడం సాధ్యం కాదు. ఎంత న్యాయదృష్టితో కూడిన–నిష్పక్షపాత బుద్ధిలోకూడిన–పరిష్కారాన్ని సూచించినా, అది ఎవరో కొందరికి, ముఖ్యంగా అతివాద పైఖరిని బాహాటంగా గైకొన్నవారికి అసంతృప్తి కలిగిస్తుంది. అయితే, ఈ కారణాన సమంజస నిర్ణయానికి రావడంలో జాప్యం తగదు. దౌర్బల్యం మొదలే తగదు.

కాగా, ఉభయ ప్రాంతాలవారికి మరొక మనవి. ఈనాడు కలిసివుంటేనే మన పని అంతంత మాత్రంగా వున్నది. దక్షిణాది రాష్ట్రాల నాళ్లింటిలో విస్తృత విషయం అన్నింటిలో కక్షపటి స్థానం మనదే. తిరిగిపోవడమే. జరిగితే, మన పని మరింత విడికట్టు కాగలదు. ఇంతేకాక, రెండుగా రంగిన ఏటిలావాలని తపనపడిన శ్రీ పొట్టి శ్రీరాములు, శ్రీ టంగుటూరి ప్రకాశం, శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ బూర్గుల రామకృష్ణరావు ప్రభృతుల స్మృతికి మహోపచారాన్ని చేయడం జరుగుతుంది. అందువల్ల, రాష్ట్ర సమైక్యతను కాపాడుకోవాలి. ఆ సమైక్యతకు ప్రోదిచేయగల విధంగా ఆ పరిష్కారమార్గాన్ని ఎవరు సూచించినా, దాన్ని సంతోషంగా ఆమోదించాలి.

వియత్నాంలో శాంతి సాధన త్వరలో సాధ్యమా?

న్యూయార్క్, నవంబరు 13— వియత్నాంలో శాంతి సాధన కనుచూపు మేరలోనే వున్నదని అధ్యక్ష ఎన్నికలకు ముందు నిక్సన్ ప్రభుత్వం హామీ యిచ్చి సుమారు మూడు వారాలు కడిచిపోయాయి. అయినా, అమెరికాలో ఎవరు, ఎంత త్వరలో శాంతి ఏర్పడనున్నది జోస్యం చెప్పలేకపోతున్నారు.

సైగాన్ ప్రభుత్వ వర్గాలనుంచి అందుతున్న సమాచారాన్నిబట్టి చూస్తే, వియత్నాంలో శాంతి ఇప్పుడప్పుడే సాధ్యంకానట్టు కనబడుతున్నది.

శాంతి ఒప్పందంలోని ఇతర అంశాలపై తిరిగి చర్చలకు ఉత్తర వియత్నాం అంగీకరించినట్టయితే, శాంతి కొన్ని వారాలలో సాధ్యం కావచ్చునని నిక్సన్ సలహాదారుడు కిసింజర్ చెప్పారు.

అసలు శాంతి ఒప్పందానికి సంబంధించి ఇంత ప్రతిష్టంభన ఏర్పడడానికి ప్రధాన కారణం వాషింగ్టన్, హనోయిల మధ్య రుదిసిన తొమ్మిది అంశాల శాంతి పథకానికి దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ గుయెన్ థియూ సమ్మతించకపోవడమేనని పరిశీలకులు భావిస్తున్నారు

తమ మద్దతు లేకుండా థియూ ఎంతో కాలం పదవిలో కొనసాగడానికి అమెరికన్ విదాన కర్తలు అంటున్నారు.

కోజికోడ్ జిల్లాలో ఉదరకోశ వ్యాధివల్ల నలుగురు మరణించినట్టు 13వ తేదీ ఆస్పత్రి అధికారులు ప్రకటించారు.

"నా దృష్టిలో శ్రీ జవహర్‌లాల్"

తన తండ్రిని గురించి చెప్పడం ఏ కుమార్తెకైనా కష్టమే. అందులోను మా ఇద్దరిమధ్య సంబంధం కేవలం రక్తసంబంధమేకాదు–మేము స్నేహితులవలె వ్యవహరించేవారం.

చాలామంది పెరిగినకొద్దీ తమ వ్యక్తిత్వంలోని కొన్ని భాగాలను వంచుకుని, తరువాత ఒకటి, రెండుభాగాలనే పరిపోషిస్తారు. కాని, మా నాన్నగారు అలా కాదు–తన వ్యక్తిత్వాన్ని కడవరకు ఒకే విధంగా నిలబెట్టుకోగలిగారు.

ఆయన విజ్ఞానం బోధకుడు. నేను తెలుసుకున్న దానిలో చాలాభాగం ఆయననుంచే నేర్చుకున్నాను. ఆయన ఉపన్యాసాలు కేవలం వాగాడంబరంకాని, మన ప్రాంతాల్ల్యుంగాని కాదని వాటిని విన్న వారందరికి తెలుసు. ఆయన తాను వుద్దేశించిన ప్రేక్షకులకు ఏదో చెప్పాలనే తాపత్రయంతో ప్రసంగించేవారు.

గదిలోపలా మాట్లాడినా, గ్రామీణ ప్రజలతో మాట్లాడినా, ఆయన పద్ధతిలోగాని, కనుగొన్న కొత్త వివరాలను గురించి, చరిత్రగతిని గురించి, ప్రపంచంలో జరిగేస్తున్న రకరకాల శక్తులను గురించి చెబుతూ వుండేవారు.

ఆయన బోధకుడేకాదు. విజ్ఞానార్థికూడా. ఏ వ్యక్తి విజ్ఞానం సమగ్రమైనదికాదని, విజ్ఞానానికి అంతంఅంటూ లేదని ఆయన భావించేవారు. అలాగే ఒకవ్యక్తి ఇక తాను నేర్చుకోదగిందే లేదన్న నిర్ణయానికివస్తే, ఇక ఆ వ్యక్తి మనఃకవాటాలను మూసివేసుకున్నట్టేనని, ఇక ఆ వ్యక్తి జీవించి వున్నట్టుకాదని ఆయన భావించేవారు. అందువల్ల ఆయన నిరంతర విజ్ఞాన్వేషి. ఆయన మిత్రులలో అత్యున్నత శాస్త్రవేత్తలు, కవయితలు, కళాకారులు వుండేవారు. వారినుంచేకాక, గిరిజనులనుంచి, మన గ్రామీణులనుంచికూడా ఆయన ఎన్నో విషయాలను నేర్చుకునేవారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మాత్రమేకాక, 1920 ప్రాంతాలనుంచికూడా నేను ఆయనతోపాటు ప్రయాణాలు చేసేదాన్ని. అంటే నా బాల్యంనుంచి కూడా. అప్పుడే ప్రజల ముఖాలను పరిశీలించే అవకాశం నాకు కలిగేది. నేను మన దేశంలో ఇంకా దారిద్ర్యంవుంది. కాని, 1920 ప్రాంతాలలో, 1930 ప్రాంతాలలో, ఆమాటకు వస్తే, 1950 ప్రాంతాలలో వున్న దారిద్ర్యానికి, నేడున్న దారిద్ర్యానికి చాలా వ్యత్యాసం వుంది. ఆనాటివలె మరీ విస్తృత మందాలతో వుండే ప్రజలు నేడు ఎక్కువగా కనిపించరు. నేటి ప్రజల ముఖాలలో ఒక విధమైన జీవకళ పుట్టి మనుతూ వున్నది. ఇదే నేటికి నిజమైన బలం.

మహానగరాలలో అంబరచుంబితాలైన రమ్య హర్మ్యాలుంటాయన్నది కాని, నిజమైన భారతదేశం గ్రామాలలోనే సజీవంగా వుంది. అక్కడ నేనాన్ని గురించి ప్రజలు హృదయగా ఆలోచిస్తారు. మన దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించుకుందామనే సంకల్పం గ్రామీణ ప్రజలలో బాగుగా కనిపిస్తుంది. స్వాతంత్ర్యమంటే కేవలం మన ప్రభుత్వాన్ని కాపాడుకొనడమే కాదు–విదేశీ ప్రాబల్యంరాదుంటా జాగ్రత్త పడడమేకాదు. మన విధానాలపై ఎలాంటి ఒత్తిడి లేకుండా వాటిని స్వేచ్ఛగా అమలు జరుపుకొనేస్వేచ్ఛ అన్నమాట. ఇది ప్రతి భారతీయునిలోను వుంది. ఏ విదేశ దురాక్రమణ జరిగినప్పుడో. అంతరంగిక సంక్షోభం ఏర్పడి నప్పుడో ఈ భావావేశం మన ప్రజలలో పెల్లుబుకుతుంది.

ఇదే విజ్ఞానిక భారతీయుల్ని, దేశంలోని వివిధ భాగాలలో బట్టిచేసేప్పుడు మా నాన్నగారు ఈ భావావేశాన్ని ప్రజలలో పొట్టిందడంలో ప్రముఖ పాత్ర వహించారని నా వుద్దేశ్యం.

అంతర్జాతీయ దృష్టి

అయితే, ఆయన ఆలోచనలు కేవలం ఇండియాకే పరిమితంకాలేదు. ప్రపంచ పరిణామాలలో భాగంగానే ఇండియాలోజరిగే సంఘటనలను ఆయన పరిశీలించారు. ప్రపంచంలో జరిగే సంఘటనలపైనే మన అభివృద్ధి మనకాంతి. మన పురోగతి ఆధారపడి వున్నదని ఆయన గ్రహించారు. అందుకనే ఆయన శాంతి విధానాన్ని అనుసరించారు. ఈ విధానాన్ని నేడు భారతీయులందరు హర్షిస్తున్నారని నేను భావిస్తున్నాను.

స్వాప్నికుడా?

కొన్ని సందర్భాలలో కొందరు ఆయనను స్వప్నికుడు అని పిలిచేవారు. అది ఒక విధమైనదనుకుంటా వారి వుద్దేశం. కాని, ఈ ప్రపంచంలో ఎంత చిన్న విషయమైనా సాధించదలిచినా వారు, దాన్ని గురించి కలలు కనవలసి వస్తుంది. అది పరిపంచదని మనకు తెలుసు. కలలు కనడంవల్లనే, భవిష్యత్తులోకి తొంగిచూడగలిగడం వల్లనే ఏదైనా అయినా సాధించబడుతుంది. మాను చేయదలచుకున్నది ఏదో నిర్ణయించుకోవలసి వస్తే ఏమీ సాధించలేము.

కాను; మా నాన్నగారు స్వాప్నికుడే. ఇందుకు నేను ఎంతో గర్విస్తున్నాను. కాని ఆయన కేవలం స్వప్నాలతోనే సరిపుచ్చలేదు. ఒక విషయాన్ని గురించి ఆయన ఊహించగానే దాన్ని ఆచరణలో పెట్టడం ఎలా? అని ఆయన ఆలోచించేవారు. అలాకాకపోతే నేను మనం చూస్తున్న అభివృద్ధి జరిగివుండేది కాదు; అలా జరిగివుండకపోతే నేను దీపపు పురుగులు ఇంత గట్టిగా వుండేవి కావు; అలా జరిగివుండకపోతే. మన ప్రజలు, మన పరిశ్రమలు, మన వాయుదళాలు ఇప్పటి అవసరాలకు వచ్చి వుండేవి కావు; గతంలోని సవాళ్ళను వారు ఎదుర్కొని వుండేవారు కాదు.

జీవితంలో కలలు కనడానికి, వాటిని ఆచరణలో పెట్టడానికి, పోరాడడానికి, నేర్చుకొనడానికి ఎంతో అవకాశంవుంది. వీటన్నింటిని మనం ఏకం చేయుగలిగితే మన సమాజానికి కొత్త పెదాగుడు. కొత్త మార్గాన్ని చూపగలుగుతాం.

మనచేతంలో ఎంతో సాధించాము. కాని, సాధించవలసింది ఇంకా ఎంతో వున్నదని మనకు తెలుసు. కాని, గతం వంక చూడ్డంవల్లనే మనం దీన్ని సాధించలేము. ఎంత గొప్పవారైనా, వారిని గుడ్డిగా అనుసరించడంవల్ల మనం దీన్ని సాధించలేము.

"మీ అంతట మీరే ఆలోచించండి. మీ సమస్యకం ప్రజలకు, మీకు పనుపొగిస్తుంటుకనేముంటుదాని మంచిచెడ్డలను గురించి ఎరిపించి. మీకు మీరు తెలుసుకోండి" అని మహాపురుషులందరు అంటారు. నెహ్రూ కూడా అదే అనేవారు. ప్రజలలో ఆలోచనా శక్తి పెరగాలని ఆయన అనేవారు. మన దేశ సమస్యలను గురించి ఎవరికివారు స్వతంత్రంగా ఆలోచించుకో గలిగితే, వారు సరైన నిర్ణయాలకు రాగలుగుతారని ఆయన విశ్వాసం.

ప్రధాని
ఇందిరా గాంధి

దరల పెరుగుదలపై నేడే లోకసభలో చర్చ

ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ వాయిదా తీర్మానం ప్రతిపాదనకు ప్రతిపక్షాలకు స్పీకర్ అనుమతి

న్యూఢిల్లీ, నవంబర్ 13— పెరిగిపోతున్న ధరల విషయమై ప్రభుత్వాన్ని అభిశంసించగోరుతున్న ప్రతిపక్షాల సంయుక్త వాయిదా తీర్మానాన్ని చర్చకు తీసుకోవడానికి స్పీకర్ శ్రీ థిల్లాన్ నేడు లోకసభలో అనుమతించారు. చర్చ రేపు జరుగుతుంది.

ఈ అంశం రేపు ప్రథమ అంశంగా చర్చకు తీసుకోబడుతుంది.

అంతకుముందు ప్రతిపక్షం సభ్యులు పద్ధత్యక్షులతో 30 నిముషాలపేపు వాదించారు. అనంతరం చర్చకు తీసుకోవడానికి అనుమతించారు.

దేశంలో ధరలు పరిస్థితి దృష్ట్యా విషయంపై చర్చ అవసరమన్న వాదనతో స్పీకర్ ఏకీభవించారు. ప్రతిపక్షం తీర్మానాన్ని చర్చకు తీసుకోవడానికి సమ్మతించారు.

ఇలాంటి తీర్మానాలు పెట్టినంటికి నోటీసు ఇవ్వడం కూడా జరిగినదని స్పీకర్ అన్నారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీకి (కమ్యూనిస్టు) తీర్మాన ప్రతిపాదనకు సభవారి అనుమతి కోరడానికి అవకాశం ఇచ్చారు. ఈ తీర్మానానికి మొత్తం ప్రతిపక్షాలు సమర్థనం ప్రకటించాయి.

"నా మంత్రివర్గానికి ఎట్టి ప్రమాదంలేదు"

ఉత్కళ కాంగ్రెసు నిర్ణయంపై శ్రీమతి నందినీ సత్పతి వ్యాఖ్య

కటక్, నవంబర్ 13— తన మంత్రివర్గం బలంగా వున్నదని, ఉత్కళ కాంగ్రెసును పునర్వ్యవస్థీకరించినందువల్ల తన మంత్రివర్గానికి ఎట్టి ప్రమాదం పొంచివుందని పరిస్థా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతి పేర్కొన్నట్టు చెప్పారు.

ఈ పరిశీలనపై ఉత్కళ కాంగ్రెసును ఇప్పుడు పునర్వ్యవస్థీకరించినందువల్ల ఇది మరల కాంగ్రెసులో చేరిన ఉత్కళ కాంగ్రెసు సభ్యులు తిరిగి బయటకు వెళ్ళగలరని తాను భావించడంలేదని శ్రీమతి సత్పతి అన్నారు.

శ్రీ మాఫర్ ప్రకటన

కటక్ రేడియోకేంద్రంనుంచి ఒరిస్సా అసెంబ్లీకి జరగనున్న ఉప ఎన్నికలలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన తానికి అక్కడ వున్న శ్రీ మాఫరీదాస్ మాఫర్ మాట్లాడుతూ ఉత్కళ కాంగ్రెసు పునర్వ్యవస్థీకరణవల్ల కొత్త పరిస్థితి ఏమీ ఏర్పడ లేదని అన్నారు.

తొగడవరకే ఈసారి కూడా "గ్రాండ్ అలయన్స్"ను ఎదుర్కొనవలసి వుంటుందని అయన చెప్పారు.

ఉత్కళ కాంగ్రెసు పునర్వ్యవస్థీకరణవల్ల కాంగ్రెసులో కలపడానికి చేరిన ఉత్కళ కాంగ్రెసు సభ్యులు రెబెల్స్‌లు తిరిగి పార్టీ విడిచివెళ్ళగలరని భావిస్తున్నారా? అని ప్రశ్నించగా అలా జరుగుతుందని తాను భావించడం లేదని శ్రీ మాఫర్ అన్నారు.

శ్రీ అబ్దుల్ సమద్ న్యూఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, నవంబర్ 13–బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి అబ్దుల్ సమద్ తూర్పు యూరోపియన్ రాజ్యాలలో పర్యటించి స్వదేశం తిరిగి వెళుతూ నేడిక్కడకు వచ్చారు.

శ్రీ సమద్ నేడు ఢాకా చెళ్ళవలసి వుంది. కాని, మాస్కో నుంచి ఆయన విమానం ఆలస్యంగా రావడంవల్ల ఢాకా వెళ్ళే విమానాన్ని అందుకొనలేకపోయారు.

శ్రీ సమద్‌కు భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి.ఎన్. కౌల్ స్వాగతం చెప్పారు.

శ్రీ సమద్ యుగోస్లావియా, హంగరీ, పోలాండ్, జి. డి. ఆర్. రుమేనియా, జెకోస్లావియాలలో పర్యటించారు.

ఈజిప్టులో మంత్రివర్గం మార్పులు?

కీరో. నవంబరు 14— ఈజిప్టు ప్రెసిడెంటు సాదాత్ త్వరలో తన మంత్రిమండలిలోను, అరబ్ సోషలిస్టు యూనియన్ పార్టీ నాయకత్వంలో వచ్చే వారంలో మార్పులు ప్రకటించనున్నట్టు ఇరాక్ వార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

కయరోనుంచి వచ్చిన వార్తలలో ఇది వుంది. ఇందుకోసం సాదాత్ వచ్చే వారం తన ఉన్నత సహకారులతో చెక్కు సమావేశాలు జరుపనున్నట్టు కూడా ఆ వార్తాసంస్థ తెలిపింది.

అయితే, ఈ వార్తను ఏ అధికార వర్గాలు యింకా ధృవపరచలేదు.

బంగ్లాదేశ్‌కు విదేశ సహాయం

డిసెంబర్ ఆఖరుకు పది కోట్లు అవుతుందట

ఢాకా, నవంబరు 13—బంగ్లాదేశ్ పొందిన విదేశీ సహాయం ఈ సంవత్సరాంతానికి పది కోట్లు అవుతుందని అధికారంగా తెలియజేస్తోంది.

ఈ సహాయంలో హెచ్చు మొత్తం అమెరికా నుంచి లభించింది అమెరికా తరువాత జపాన్, కెనడా, సోవియట్ యూనియన్ హెచ్చు మొత్తం సహాయం చేసినవి.

ఈ సహాయం నగదు రూపంలోను, వస్తురూపంలోను, సాంకేతిక సహాయం రూపంలోను లభించింది.

ఎచ్చే జూన్ నాటికి మరి 584 కోట్ల రూపాయల సహాయం బంగ్లాదేశ్‌కు లభించవచ్చునని తెలుస్తున్నది.

మైసూరు లెజిస్లేటివ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు శ్రీ జి. ఏ. ఆచార్య 13వ తేదీ తెల్లవారుజామున మరణించారు

రైలు ప్రయాణికులకు, సరకులకు బీమా పథకం

కేంద్రం పరిశీలనలో వున్నట్టు మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ నవంబరు 13— రైలు ప్రయాణాల సందర్భంగా గాయపడిన, లేదా చనిపోయే ప్రయాణీకులకు, నష్టపోయే సరకులకు బీమా పథకం ఒకటి ప్రవేశపెట్టాలని రైల్వే కార్మికులు ఉద్దేశించింది.

ఈ విషయం రైల్వేల ఉప మంత్రి శ్రీ మహ్మద్ షాఫీ ఖ్వారిష్ నేడు రాజ్యసభలో శ్రీ ఎస్. డి. మిశ్రా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అయితే ఈ ప్రతిపాదనను పాత కాంగ్రెసు సభ్యుడు శ్రీ మహావీర్ త్యాగి వెంటనే వ్యతిరేకించారు.

ప్రయాణికుల ప్రాణాలు, ఆస్తులరక్షణ విధి రైల్వేలదేనని శ్రీ త్యాగి అన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ బాబూ భాయ్ పటేల్ మాట్లాడుతూ, ఏటా రైల్వే బడ్జెటు, సరుకులపై చార్జీలను పెంచడంతో పాటు రైలు ప్రయాణీకులను ముఖ్యంగా థర్డ్‌క్లాస్ వ్యాసింజర్స్‌ను కొలిచి గంజులవేసి ప్రయాణానికిగాని బీమా ప్రీమియం చెల్లించమని అడుగుతున్నారా అని ప్రశ్నించారు.

డి. ఎం. కె. సభ్యుడు శ్రీ మలైస్వామి మాట్లాడుతూ, ఈ "కొత్త పథకం"పట్ల హర్షం ప్రకటించారు. అయితే ప్రయాణీకుల రక్షణార్థం ప్రతి బోగీకి సాయుధులైన రక్షక దళం ఒకటి వుండాలన్న ప్రతివాదనను మంత్రి తిరస్కరిస్తున్నారని అన్నారు.

ఢిల్లీ–మద్రాసు మార్గంలో వారానికి రెండుసార్లు ఫాస్ట్ జనతా ఎక్స్‌ప్రెస్

వచ్చే ఏడాది ప్రారంభం నుంచి ఢిల్లీ–మద్రాసు మార్గంలో వారానికి రెండుసార్లు వేగంగా నడిచే జనతా ఎక్స్‌ప్రెస్ ఒకటి ప్రవేశపెట్టనున్నట్టు ఉప మంత్రి శ్రీ ఖ్వారిష్ చెప్పారు.

శ్రీ వెంగళ్ళ సత్యనారాయణ ప్రశ్నకు సమాధానంగా అయన ఈ విషయం చెప్పారు.

సికింద్రాబాద్–బెంగుళూరు డీజిల్ ఎక్స్‌ప్రెస్

గుంతకల్ బెంగుళూరుల మధ్య సికింద్రాబాద్–బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌ను డీజిలైజ్ చేయాలని కూడా ఉద్దేశించినట్టు మంత్రి చెప్పారు.

ఎరువుల ఉత్పత్తి

ప్రభుత్వ రంగంలోని ఎరువుల కర్మాగారాలు గరిష్ఠ ఉత్పత్తిని సాధించలేకపోవడానికిగల కారణాలు గుర్తించడం జరిగిందని, ఉత్పత్తి ఇతోధికం చేయడానికి తగిన చర్యలు తీసుకొనబడగలవని కేంద్ర రసాయనాలశాఖ మంత్రి శ్రీ గోఖలే నేడు రాజ్యసభలో చెప్పారు.

అయితే, మరి, స్థానికంగా ఇతర సమస్యలు, విద్యుచ్ఛక్తి లోటు, ముడిసరుకులు ఇప్పటికి పుత్పత్తిని అడ్డంకి కల్పిస్తూనే వున్నదని ఆయన అన్నారు.

డాక్టర్ ఎ. సీతారామయ్య

న్యూఢిల్లీ, నవంబర్ 13— పారిశ్రామిక రాష్ట్రాల శాఖలో టెక్నికల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా డాక్టర్ ఎ. సీతారామయ్య నేడు ఐఏఎస్ బాధ్యతలు చేపట్టారు. శ్రీ కె. టి. రాధు ఎడమ పరిమాణ చేయడం వల్ల ఈ దాపు ఏర్పడింది.

"మైత్రికి సహాయం"

జనవాక్కం

కొత్తగూడెంలో రేషన్‌కార్డుల పంపిణీలో అవకతవకలు

కొత్తగూడెం పట్టణంలో పండదారిను. ఉద్యోగాన్ని ఇప్పటికి రేషన్ కార్డులు ఇస్తున్నారని జనాలు ప్రచారం చేస్తారు. కరపత్రాలుకూడా పంచారు.

పట్టణంలో కొంత ప్రాంతంలో పట్టణంకి ఇస్తారు. గ్రామీణులు అక్షరంగావుండే దాజుద్యాంశాలో. నల్గొండ్, సగటులో దుకాణాలలో పంపిణీ మొదలయిన రేషన్ పరకులు నిల్వ వున్నప్పటికి ఒక్కరికి ఒక్క కార్డుకూడా ఇవ్వలేదు.

పరక పరక రేషన్ కొటాలు ఇస్తూనే వున్నారు.

ఈ ప్రాంతానికి 40 కిలోమీటర్ల దూరంలోని ఎల్లందు తాలూకా ఆఫీసునుంచి రాష్ట్రం వస్తే పంపిణీ, బియ్యం ఇస్తామంటున్నారు.

ప్రభుత్వంవారు ఈ పేరులో పెంటనే రేషన్ కార్డులు ఇవ్వకలేనని విజ్ఞప్తిచేస్తున్నాను.

'ఒక బాధితుడు'
కొత్తగూడెం

రేపల్లెకు అగ్నిమాపక దళం

రేపల్లె తాలూకా కేంద్రం. పురపాలకసంఘం. సంవత్సరానికి ఆరు లక్షలు, జనాభా 30 వేలు. చుట్టూ అయిదు మైళ్ళ దూరంలోనే సుమారు 50 గ్రామాలు వున్నాయి.

పట్టణంలో ఫైర్ స్టేషన్ లేకపోవడం శోచనీయం. పట్టణంలోగాని పరిసర గ్రామ ప్రాంతాలలోగాని అగ్నిప్రమాదాలు సంభవించి తెలిసికి తెలిపోగ్రహిస్తే ఫైర్ ఇంజన్ 30 మైళ్ళ దూరంనుంచి వచ్చేసరికే విస్తృతమైన ప్రజలు తీవ్రంగా పరకుదాపుపడ్డారు చేసికోవలసి వస్తున్నది.

రేపల్లెలో ఫైర్‌స్టేషన్ ముఖ్యం. దీని గురించి లోగడ దారి ప్రయత్నాలు జరిగాయి కాని, ఫలితం శూన్యం. ప్రభుత్వం ఈ అవసరాన్ని తక్షణమే గుర్తించి ఆగస్టు ఏర్పాట్లు చేయవలెనని కోరుతున్నాను.

చిట్టి వెంకటేశ్వరశర్మ,
లెక్చరర్, రేపల్లె, గుంటూరు జిల్లా

గొల్వేపల్లి రోడ్డు దుస్థితి

గుడివాడనుంచి విత్తా ఇసు గొల్వేపల్లికి ఆర్.టి.సి. బస్సులు నడుస్తున్నాయి. గొల్వేపల్లి రోడ్డు అధ్వాన్నంగా వున్నది. బస్సులు నడిచే ఈ రోడ్డు విషయంలో తగిన శ్రద్ధ తీసికొనకపోవడం బాధనీయం.

ఆ రోడ్డుమీద నడవడం కూడా చాలా కష్టంగా వున్నది. రాష్ట్ర కార్యకు తరలించే నడచే వారికి బాధకలుగుతున్నది

ఆ రోడ్డును వెంటనే బాగుచేయించవలెనని అధికారులను మనవి చేస్తున్నాను.

కోగంటి దుర్గామల్లికార్జునరావు,
పామర్రు, కృష్ణా జిల్లా

రాశిఫలం

14–11–72 మంగళవారం

శ్రీ పరీధావి కార్తీక శుద్ధ అష్టమి మంగళవారం ధనిష్ఠా నక్షత్రం శుభ పరిణామాలు సమకూర్చగల మంచిరోజు. మన ముఖ్య నాయకులలోని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు ఈ రోజున జన్మించారు.

మేషం: డబ్బు సమృద్ధిగా ఉంటుంది. కుటుంబంలోని శుభ, పుణ్యకార్యాలు ఏ విధమయిన ఆటంకం లేకుండా చాలా ఉత్సాహంతో జరుగుతవి. వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధిగా పై మెట్టుకు పోతారు.

వృషభం: మీ కార్యకలాపాలలో, సహోదరుల సహకారం, మీకు తెచ్చుకొన్న వ్యక్తులు, మీకు ఎదురు తిరుగుతారు. అయినా, మీరు, ఒంటరిగానే, వ్యవహారం కొనసాగించగలరు. ఈ మధ్యాహ్నం ప్రయాణా లెక్కువ.

మిథునం: ఈ రోజు శ్రమ యెక్కువ. సహనంతో, బుద్ధిబలంతో పనులు నిర్వహిస్తారు. అదంతరం యెక్కువ కావడం వల్ల డబ్బు అవసరమయిన దానికన్నా యెక్కువ ఖర్చు చేస్తారు. అదాయం ఉంటుంది.

కర్కాటకం: మీ ఆలోచన బలంకాని, మాట నేర్పరితనంగాను. ఈ రోజు పనిచేయవు. అధికారులు చాలా చికాకు పడతారు. తాపును లాభం పొందరు. మీకు డబ్బు తీసుకువలసినవారు. తీయరు.

సింహం: ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి. గుండె పొస్సినంటి బాధలు రావచ్చు. అస్తి కొంటారు. దర్మసంస్థలలో అవసరం వహిస్తారు. వ్యవహారాలు, వక్రమంగా పరిష్కారానికిరావు.

కన్య: విద్యావిషయాలలో ఈ రోజు హుషారుగా వుంటారు. ఎక్కువశ్రమ పడతారు. ధనదాయం వుంటుంది. బంధువులు, ఎక్కువగా చికాకు పెట్టుతవి. సంఘంలో గౌరవం సంపాదిస్తారు.

తుల: మీ స్వంత విషయాలలో మీరు చురుగుగా వుంటున్నా, కొందరు, మీ సహాయం కోరడంవల్ల సహాయం చేస్తారు. మాట నెమ్మదితనంవల్ల, గౌరవం సంపాదిస్తారు.

వృశ్చికం: దూరప్రయాణం, ఇన్సూరెన్సు మొదలైనవాటి వల్ల పెద్ద మొత్తాలుగా వస్తుంది. కుటుంబంలో కార్యక్రమాలు పెరుగుతవి. మీ కార్యకలాపాలలో ప్రోత్సాహం తక్కువ.

ధనుస్సు: కుటుంబంలో అశాంతిగా ఉంటుంది. ముఖ్యమయిన అప్పులు అశ్రద్ధలో చిక్కులు కలగవచ్చు. ఆ విషయమై జాగ్రత్తగా ఉండండి. వ్యవహారాలలో సాధారణంగా అనుకూలంగా ఉంటుంది.

మకరం: ఈ రోజు ప్రారంభించిన పనులు, ఆటంకాలు లేకుండా నెరవేరి, మంచి ఫలితం చేకూరుతుంది. సహాయం చేయడానికి సమర్థులైన మనుష్యులు తోడు అవుతారు. డబ్బువిషయం దాగా సంతృప్తికరంగా ఉంటుంది.

కుంభం: వృత్తి వ్యవహారాలు పనులను అనుగుణంగా ఆటంకాలు వస్తవి. కో

ముల్కీ సమస్యపై తిరిగి ఢిల్లీలో చర్చలు

ఉభయ ప్రాంతాల నాయకులు వెంటనే రావాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆదేశం

న్యూఢిల్లీ, నవంబర్ 13—

ముల్కీ నిబంధనల సమస్యకు పరిష్కారం సాధనకు కేంద్ర నాయకులతో సంప్రతింపులకు త్వరలో ఢిల్లీ రావలసిందిగా తెలంగాణా ప్రాంతం నాయకులతోసహా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు నాయకులను అధిష్ఠానవర్గం కోరింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు నాయకులు వచ్చే 14 వ తేదీ నాటికి న్యూఢిల్లీ రాగలరని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని పరిస్థితిని కాంగ్రెసు అధిష్ఠానవర్గం నేడు సమీక్షించింది. ఈ సమస్యపరిష్కారంలో ఎట్టిజాప్యం జరగరాదని, లేకపోతే మరికొన్ని క్లిష్ట సమస్యలు ఉత్పన్నం కాగలవని కాంగ్రెసు అధిష్ఠానవర్గం అభిప్రాయపడింది.

ముల్కీ సమస్యకు పరిష్కారం ఢిల్లీలో కనుగొనవచ్చునని కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆశిస్తున్నది. ఢిల్లీలో లోగడ చర్చలు జరిపి హైదరాబాద్ వెళ్ళిన ఆంధ్రప్రదేశ్ నాయకులు తమ కృషిలో గణనీయమైన అభివృద్ధి సాధించలేదనే అభిప్రాయం కలిగింది.

రాష్ట్రసమగ్రత పరిరక్షణప్రస్తావ్యా ఉభయ ప్రాంతాల సీనియర్ కాంగ్రెసు నాయకులు ఉభయులకు ఆమోదయోగ్యమైన పరిష్కారం సాధించాలని అధిష్ఠానవర్గం ఇంతకుపూర్వం కోరింది.

హోసూరులో రాష్ట్రేతర ఆంధ్ర మహాసభలు

జనవరి 10 నుంచి వారం రోజులు జరిపేందుకు ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13— తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లాలోని హోసూరుగా 1973 జనవరి 10వ తేదీనుంచి వారం రోజులపాటు "రాష్ట్రేతర ఆంధ్ర మహాసభలు"నిర్వహించేందుకు మాజీ శాసనసభ్యులు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఆహ్వానసంఘం ఏర్పడింది.

'విజయవాహిని' సంపాదకులు శ్రీ ఎన్. వెంకటస్వామిరెడ్డి ఆహ్వాన సంఘానికి కన్వీనరు.

మద్రాసురాష్ట్రంనుంచి ఆంధ్ర విభజన చేసిన నాటినుంచి హోసూరు తాలూకాను, ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయాలని ఈ తాలూకా ప్రజలు కోరుతునేవున్నారు. హోసూరు తాలూకా సందర్శించిన ఆంధ్ర మంత్రులు సైతం ఈ తాలూకా తెలుగువారి కృషిని కొనియాడారు. దురదృష్టవశాత్తూ, హోసూరు సమస్య పరిష్కరించలేదు అని ఆహ్వాన సంఘంవారు పేర్కొన్నారు.

త్రిపుర రాష్ట్రంలో కాంగ్రెసు ఎన్నికలు

కొంతమంది తిరుగుబాటు నాయకులు ఢిల్లీ పయనం

అగర్తలా, నవంబరు 12— త్రిపురలో పంస్థ ఎన్నికల గురించి శ్రీమతి పూర్ణీ ముఖర్జీ చేసిన నిర్ణయంపై లోక్యం కలిగించుకోవలసిందని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను కోరుతూ తమ ఫిర్యాదులను అందజేయడానికి కొంతమంది తిరుగుబాటు కాంగ్రెసు నాయకులు నేడు ఇక్కడినుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్ళినట్టు ఇక్కడ కాంగ్రెసు వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఎన్నికలను వాయిదా వేయాలన్న వారి కోర్కెను శ్రీమతి ముఖర్జీ త్రోసివేసారు.

గుంటూరులో కేంద్ర కార్యాచరణ సంఘం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 13— ఆంధ్రప్రదేశ్ మహాసభ తీర్మానాన్ని అనుసరించి శాసనసభ్యుడు శ్రీ వెంకటరత్నం అధ్యక్షుడుగా ఒక కేంద్ర కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీయుతులు సి. వి. కె. రావు, ఎన్. శ్రీనివాసులురెడ్డి, ఎ. శ్రీరాములు ఈ సంఘానికి ఉపాధ్యక్షులు, శ్రీయుతులు వి. రాఘవోపాలాచారి, ఎం. సుబ్బారావు కార్యదర్శులుగా వ్యవహరిస్తారు. శ్రీ జి. గంగాధరరెడ్డి ఈ సంఘానికి కోశాధికారిగా వుంటారు.

రాష్ట్ర సమగ్రతా పరిరక్షణకు విద్యార్థుల కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 13— రాష్ట్ర సమగ్రతను కాపాడడానికి, ఇరుప్రాంతాల మధ్య సయోధ్యకు, శాంతికి శ్రీ వెంకటేశ్వర, ఆంధ్ర యూనివర్సిటీలకు చెందిన విద్యార్థుల బృందం చేస్తున్న కృషి పట్ల ఇక్కడ అన్నివర్గాల ప్రజలు హర్షం వెలిబుచ్చారు.

నేడిక్కడ జరిగిన సంభాషణలు అసంపూర్తిగా వున్నాయి ఇవి రేపు కూడా కొనసాగుతాయి.

ఈలోగా విజయవాడకు చెందిన యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎన్. శివరామప్రసాద్ నాయకత్వాన కొందరు నగరంలో పెక్కు యువజనులను, ముఖ్యంగా పేర్పాటువాదులను కలుసుకుని సంభాషణలు జరిపారు.

కర్నూలు విద్యార్థుల కార్యాచరణ సంఘం తీర్మానం

కర్నూలు, నవంబర్ 13— ముల్కీ నిబంధనలు రద్దుచేసి, ఉద్యోగాలలో ఆంధ్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ కర్నూలు విద్యార్థుల కార్యాచరణ సంఘం సమావేశంలో తీర్మానించారు. ముల్కీ నిబంధనలు రద్దుచేయని పక్షంలో రాష్ట్ర విభజన జరపాలని వారు కోరారు. ఈ సమావేశానికి శ్రీ మార్కండేయశర్మ అధ్యక్షత వహించారు.

14 నుంచి మశూచి నిర్మూలన కార్యక్రమం ఉత్సవాలు

హైదరాబాద్, నవంబరు 13— మశూచి వ్యాధి నిర్మూలనకోసం నిర్దేశించిన జాతీయ కార్యక్రమానికి పండించిన ఉత్సవాలు 14 నుంచి 28 వ తేదీ వరకు దేశంలోని వివిధ రాష్ట్రాలలోపాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరుగుతాయి.

ఉత్సవాలు జరిగే ఈ 15 రోజులలో మశూచి వ్యాధి నిర్మూలన కార్యక్రమం అమలుకు తీసుకోవలసిన చర్యల గురించి ప్రజలనుంచి అభిప్రాయాలను సేకరించడంతో పాటు 15 సంవత్సరాలలోపు వయస్సుగల బాల బాలికలకు మశూచివ్యాధి నిరోధకానికి టీకాలు వేయడం జరుగుతుంది.

తుని న్యాయవాది మృతి

తుని, నవంబరు 13— ఏడవ తేదీన స్థానిక ప్రముఖ న్యాయవాది, మునిసిపల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కొన్నిలరు శ్రీ పెద్దిపాడి లక్ష్మీపతిశాస్త్రి తమ 36 వ ఏట విశాఖపట్టణంలో మెదడునకు సంబంధించిన వ్యాధితో చనిపోయారు.

మునిసిపల్ ఆఫీసును, ప్రాథమిక పాఠశాలలను ఆయన స్మృత్యర్థ మూసివేశారు.

'సమైక్యతా పరిధిలోనే సమస్యా పరిష్కారానికి కృషి'

గుంటూరు జిల్లా ప్రముఖుల విజ్ఞప్తి

గుంటూరు, నవంబరు 13—జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అప్పిరెడ్డి, జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పోరం కన్వీనరు శ్రీ ఎస్. వి. రావు, జిల్లా కమ్యూనిస్టు సమితికి చెందిన శ్రీ జి. గంగాధరరావు, జిల్లా మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ కొరిపాల సత్యనారాయణ, ఎ. పి. టి. యు. సి. ఉపాధ్యక్షులు శ్రీ కనకరి నాగయ్య, రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. ఉపాధ్యక్షులు శ్రీ జి. వి. ఆంజనేయశర్మ, సి. ఐ. టి. యు. కార్యదర్శి శ్రీ కొండ్ర గుంట్ల వెంకటేశ్వర్లు వెరొక సంయుక్త ప్రకటన చేసూ ఆంధ్రప్రదేశ్ సమైక్యతా పరిధిలోనే కేంద్రప్రభుత్వం ముల్కీ సమస్యపై వెంటనే ప్రకటన చేయవలెనని కోరారు.

వారు తమ సంయుక్త ప్రకటనలో ఈ కింది విధంగా పేర్కొన్నారు: అనేక విలువైన త్యాగాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడినది. భాషాప్రయుక్త రాష్ట్ర సాధనకు నాలుగున్నరకోట్ల ఆంధ్రులు ఐక్యంగా నిలిచారు. 1956 లో ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా ముందుకు పురోగమించడానికి పెద్దమనుషుల ఒప్పందం ఏర్పడినది. 1969 లో ఏర్పడిన విషమ పరిస్థితి కూడ అధిగమించి ఆంధ్ర సమైక్యతను రక్షించుకున్నాం.

అయితే, ముల్కీ సమస్యపై సుప్రీం కోర్టు తీర్పు ఫలితంగా ఆంధ్ర, తెలంగాణా ప్రాంత ప్రజలలో అనేక అనుమానాలు ఏర్పడినవి.

దీని ఆధారంగా చేసుకొని ఉభయ ప్రాంతాలలోను భూస్వామ్యవర్గాలు, అభివృద్ధి నిరోధక రాజకీయ నిరుద్యోగులు మొదలైన అనేకమంది స్వార్థపరులు నిరుద్యోగులుగావున్న విద్యావంతులను, విద్యార్థులను, నిరుద్యోగులను తమకు అనుకూలంగా రెచ్చగొట్టి, ప్రాంతీయ దురభిమానాలను రెచ్చగొట్టి, అభివృద్ధి కాపాడవలసిన ఆంధ్రప్రదేశ్‌ను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఇంతవరకు రాష్ట్రాన్ని పాలించినవారు శ్రీయుత భ్రష్టుత్వంలో భావసమైక్యతను కృషి చేయకపోవడం కూడా ఈ స్థితికి దారితీసినది.

వాస్తవానికి సమగ్ర ఆంధ్రప్రదేశ్‌లోనే పారిశ్రామికాభివృద్ధికి, వ్యవసాయాభివృద్ధికి, ఆర్థిక, సాంఘికాభివృద్ధికి అవకాశం వున్నదనేది నిర్వివాదాంశం.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఎన్నుదు అనువు కృషి. హామీలు అవసరమే. ఆ మేరకు ముల్కీ సమస్యను పరిష్కరించుకోవడం పరిణామగా వుంటుంది.

సమగ్ర రాష్ట్ర ప్రగతికి పరిశ్రమగా పరిష్కరించవలసిన అనేక ప్రజాసమస్యలు వున్నాయి. ముఖ్యంగా భూ సంస్కరణల అమలు, చుక్కలుంటుతున్న ధరలను తగ్గించడం, పట్టణ ఆస్తుల పరిమితి, నిరుద్యోగ సమస్య పరిష్కారం మొదలయిన అనేక ముఖ్యసమస్యలు మనముందు వున్నాయి.

ఇలాంటి అత్యుదయకర చర్యలను సాగనివ్వకుండా చేయడానికి స్వార్థసంకుచిత వర్గాలు వున్నుతున్న కుట్రలను విఫలం చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నాము.

అందుచేత, ముఖ్యంగా విద్యార్థులు, యువజనులు, ఉద్యోగులు రాష్ట్రప్రగతికై తమ శక్తియుక్తులను కేంద్రీకరించవలసిన, ప్రాంతీయ దురభిమానాలను, కుల, మతాది మానాలను, ముఠా తగాదాలను అతీతంగా, ఉద్రేక చర్యలకు లోనుకాకుండా ముల్కీ సమస్య గురించి ఆలోచించవలసిన కోరుతున్నాం.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి, నిరుద్యోగ సమస్య రూపుమాపడానికి పెద్దమనుషుల ఒప్పందం ప్రాతిపదికగా సమగ్ర పథకంతో ప్రభుత్వం వెంటనే ముందుకు రావలెనని కోరుతున్నాము.

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సమగ్రతను భంగం కలుగకుండా ముల్కీ సమస్యను తగు విధంగా తమ నిర్ణయాన్ని వెంటనే ప్రకటించవలెననికూడా కోరుతున్నాము."

అంటువ్యాధుల ఆసుపత్రుల నిర్వహణకై వర్క్‌షాపు

హైదరాబాద్, నవంబరు 13— ఈ నెల 13 వ తేదీనుంచి 25 వ తేదీవరకు ఇక్కడి ఫీవర్ ఆసుపత్రిలో అంటువ్యాధుల ఆసుపత్రుల నిర్వహణకై ఒక వర్క్‌షాపును నిర్వహిస్తారు.

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఇంద్రజీత్ అలీ అహమ్మద్ చేసిన వారసు సమ్మేళనం పంత్యక్షత కలిగించలేదు.

మొన్న అరుణాచల్‌ప్రదేశ్ వెళ్ళినప్పుడు ప్రధాని ఇందిరాగాంధి స్థానిక గిరిజనులకు కొన్ని బహుమతులను పంచిపెట్టినప్పటి దృశ్యం

వాస్తవాధీనరేఖ గుర్తింపు సమస్యపై ప్రతిష్టంభన

అవసరమైతే ఉన్నతస్థాయి సైనికాధికారుల సమావేశం: శ్రీ స్వర్ణసింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 13—

జమ్మూ, కాశ్మీర్‌లో వాస్తవాధీన రేఖ గుర్తింపుపై ప్రస్తుతం ఏర్పడిన వివాదం పరిష్కారానికి ప్రస్తుతం జరుగుతున్న సీనియర్ సైనికాధికారుల సమావేశం స్థాయిని మరింత ఉన్నతాధికారుల స్థాయికి పెంచవచ్చునని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ నేడు లోకసభలో సూచనప్రాయంగా తెలియజేశారు.

ఆ సమావేశం కూడా విఫలమైతే పౌర ఉద్యోగుల స్థాయి సమావేశాలు జరుగుతాయని. అవసరమైతే ప్రభుత్వాల స్థాయిలో కూడా సమావేశం జరగవచ్చునని ఆయన చెప్పారు.

వాస్తవాధీన రేఖ గుర్తింపు విషయంలో పాకిస్తాన్ అనుసరిస్తున్న మొండి వైఖరిపై జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్, మరి నల్గురు సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానంగా ఒక ప్రకటన చేసిన తర్వాత సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

అంతకుముందు శ్రీ స్వర్ణసింగ్ తన ప్రకటనలో వాస్తవాధీనరేఖ గుర్తింపుపై వివాదం మరొక స్థాయి సమావేశం (సీనియర్ సైనికాధికారుల స్థాయికిమించి) జరగవలసిన దశకు చేరిందా? అన్న విషయం ప్రస్తుతం పరిశీలనలో లేదని వివరించారు.

సిమ్లా, ఢిల్లీ ఒప్పందాలకు అనుగుణంగా జమ్మూ, కాశ్మీర్‌లో వాస్తవాధీన రేఖ గుర్తింపు కార్యక్రమంలో ఎక్కువపని పూర్తి అయినదని విదేశాంగమంత్రివెల్లడించారు.

మిగిలిన సమస్యలు కూడా దైవ్యాపాక్షిక చర్చలద్వారా పరిష్కారం కాగలవని తాము ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

సంభాషణలు ఇంకా జరుగుతున్న కారణంగా దీన్నిగురించి మరింత వివరంగా చెప్పడానికి ఆయన నిరాకరించారు.

కేవలం ఒకటిన్నర చదరపు మైళ్ళ విస్తీర్ణంగల ప్రాంతం విషయంలో మాత్రమే వివాదం రగలినది. అది ప్రస్తుతం పాకిస్తాన్ ఆక్రమణలో వున్నదని శ్రీ స్వర్ణ సింగ్ చెప్పారు.

వాస్తవాధీన రేఖను రెండు ప్రభుత్వాలు ఆమోదించిన తర్వాత సాధ్యమైనంత త్వరలో అంతర్జాతీయ సరిహద్దులను సేనల ఉపసంహరణ జరుగుతుందని శ్రీ స్వర్ణ సింగ్ వివరించారు.

ఈ విషయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం వాస్తవ, వాస్తవాత్మక దృక్పథంతో ఎరిగి వుండగలదని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

భుట్టో త్వరలో అమెరికా పర్యటన

కరాచీ, నవంబరు 12— పాక్ అధ్యక్షుడు జుల్ఫీ, ఎ. భుట్టో వచ్చే నెలలోగాని జనవరి నెల ప్రారంభంలోగాని అమెరికా పర్యటించవచ్చునని పాకిస్తాన్‌లోని ప్రముఖ ఉర్దూ దినపత్రికలో ప్రచురితమైన ఒక వార్త ద్వారా తెలియవచ్చింది.

కాకినాడలో "పాపం పసివాడు"- బృందం

కాకినాడ, నవంబరు 13 —

కాకినాడలో "పాపంపసివాడు" బృందానికి ఆంధ్ర సేవా సంఘం అధ్యక్షులు శ్రీయుతులు పైడా వెంకటనారాయణ, బచ్చు నారాయణరావులు సేవాటిపిందు చేశారు. మెడికల్ క్వార్టర్స్‌కు చెందిన డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ వై. రాజారావు, డాక్టర్ ఎ. సీతారామయ్య, డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ వై. ప్రభాకరలు విందు చేశారు. ఈ బృందం వెంట శ్రీ తాడ్పు గంటి లక్ష్మణరావు వున్నారు.

లెటర్ బాంబుల సంఘటనలు

రాజ్యసభలో మంత్రి శ్రీ బహుగుణ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 13— దేశంలో ఇటీవల కనుగొనబడిన తపాలా కవర్లలో బాంబులకు కొన్ని విదేశాల కారణంకావచ్చునని కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ బహుగుణ రాజ్యసభలో నేడు ధృవీకరించారు.

బాంబులు ఎక్కడనుంచి వస్తున్నాయన్న అంశంపై దర్యాప్తు జరుగుతున్నదని ఆయన చెప్పారు. అయితే వీటిలో సంబంధాలగల దేశాల పేర్లు చెప్పడానికి ఆయన తిరస్కరించారు.

అరబ్‌దేశాల దౌత్య ప్రతినిధులుకూడా తమకు అటువంటి బాంబులు వస్తాయేమోనని భయపడుతున్నారని, అందువల్ల ప్రత్యేకించి ఒక దేశంపై నింద వేయరాదని ఆయన అన్నారు.

ఈ బాంబులను కనుగొనడానికి తీసుకునే చర్యలను గురించి తెలుసుకొనాలని స్విట్జర్లాండ్‌లో అంతర్జాతీయ పోస్టల్ యూనియన్‌లో పాల్గొనే భారత ప్రతినిధులను కోరినట్టు ఆయన చెప్పారు.

హైదరాబాద్, నవంబరు 13— అంతర్జాతీయ తెలుగు మహాసభల వన్నాహక సంఘ సర్వసభ్యసమావేశం లోగడ ప్రకటించినట్టుగా నవంబరు 17 వ తేదీనగాక, వచ్చే డిసెంబరు 17 వ తేదీన వుంటుం తొమ్మిదిన్నర గంటలకు శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషాభివృద్ధి గ్రంథాలయం హాలులో జరుగుతుందని వన్నాహక కమిటీ ప్రధాన కార్యదర్శులు శ్రీ డి. విశ్వేశ్వరరావు, శ్రీ ఎం. అనంతం మొన్న ప్రకటించారు.

ఉభయప్రాంతాలవిద్యార్థుల ప్రతినిధుల చర్చలు

సుహృద్భావ వాతావరణంలో హైదరాబాద్‌లో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13— ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాల విద్యార్థి వాయకులు నేడిక్కడి సమావేశం. ముల్కీ నిబంధనల సమస్యపై స్వేచ్ఛగా బిర్మొమాటంగా చర్చలు ప్రారంభించారు.

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు చెందిన 25 మంది సభ్యులు లోగడ ఢిల్లీ వెళ్ళి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొని చర్చించి వచ్చిన విషయం విశ్వవిద్యాలయ విద్యార్థులతో చర్చలు జరపడానికి నిన్న ఇక్కడకు తిరిగివచ్చారు.

నేటి చర్చలలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థుల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుహృద్భావ వాతావరణంలో, ఆవగాహన చేసుకొనాలన్న భావంతో ఆ చర్చలు జరిగాయి.

ఆంధ్రప్రదేశ్ సమగ్రత పరిధిలోనే ముల్కీ సమస్యను పరిష్కారం కనుగొనాలని ఉభయ పక్షాలు లోలోత అంగీకరించాయి.

రెండు ప్రాంతాల విద్యార్థుల ప్రతినిధి వర్గాలు ఇటీవల ఢిల్లీలో ప్రధానిని కలుసుకొన్నప్పుడు, రాష్ట్ర సమగ్రతను కాపాడుతూనే ముల్కీ నిబంధనలు అమలుపరచవలసి వుంటుందని ప్రధాని ఆ ప్రతినిధివర్గానికి చెప్పిన విషయం పాఠకులకు విదితమే.

ముల్కీ పద్ధతి అవగాహనపై చేసిన ప్రసంగాన చర్చలు జరిగాయి. అనేక ముల్కీ భావనే పాత భూస్వామిక వ్యవస్థకు చెందిన అవశేషమని ఆంధ్ర ప్రాంత విద్యార్థులు వాదింపగా, తెలంగాణా ప్రాంతపు విద్యార్థులు తమ చరిత్రను తెలంగాణా విద్యార్థులు గుర్తు చేశారు.

దేశంలోని పెద్దమ్మల్లు కులాలకు, పెద్దమ్మల్లు దొరలకు, ఇతర వెనుకబడిన తరగతులకు ప్రస్తుతంవున్న రిజర్వేషన్లకు, ముల్కీ నిబంధనలకు తేడా లేదని వారు వివరించారు. ఆ ప్రాంతం వెనుకబడివున్నందుకాలం రక్షణలు కొనసాగాలని వారు చెప్పారు. ఆంధ్ర ప్రాంతంనుంచి వచ్చిన వారికి విద్యా సౌకర్యాల విషయాలను సంబంధించినంతవరకు. ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ సంస్థలను, ప్రభుత్వ కిశాలలను, అందులో సమగ్ర విద్యకు సంబంధించి మాత్రమే నిర్బంధాలు వున్నాయని వారు గుర్తుచేశారు. ఆ నిర్బంధాలు కూడా ఇతర ప్రాంతాలలో వున్న అంతటకు విస్తృతమైనవేనని తెలంగాణా విద్యార్థులు చెప్పారు. ఈ కారణాలలో కూడా, ఆంధ్రప్రభుత్వ ఉద్యోగులకు చెందిన పిల్లలకు, తెలంగాణా మంచి గాక ఇతర ప్రాంతంనుంచి వచ్చినవారికి రిజర్వేషన్లు ఉన్నాయని కూడా వారు చెప్పారు.

సరళంలోని అనేక అనుబంధ కళాశాలలో ఆంధ్ర విద్యార్థులకు చదువుకోవడానికి స్వేచ్ఛ ఉందని, ఇప్పుడుకూడా ఆ సౌకర్యాన్ని వారు ఎలాంటి అడ్డంకి లేకుండా ఉపయోగించుకొన్నారని ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు నొక్కివెప్పారు.

ముల్కీ నిబంధనలు సెయింట్ రంగం లోని ఉద్యోగాలకు, తెలంగాణా ప్రాంతం లోని ప్రభుత్వ రంగంలోని పారిశ్రామిక సంస్థలలో ఉద్యోగాలను పర్తించే విషయానికి ఉద్దేశించబడినవి కావని. అవి ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రమే వర్తిస్తాయని, అవి కూడా, పూర్తిగా తెలంగాణాకు చెందిన పనులకు మాత్రమేనని వారు స్పష్టం చేశారు. ఉస్మానియా కళాశాలలోని, అందులోని విద్యార్థులు, ఇతర ప్రాంతాలవారు కూడా తెలంగాణా ప్రజలు తమ సంస్కృతి చెందుతుందని వారు చెప్పారు.

సమావేశం ముగిసే సమయానికి తమిళనాడు జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది.

తమిళనాడు జట్టుచే 3 వికెట్లకు 120 పరుగులు

125/7 స్కోరుకు హైదరాబాద్ ఇన్నింగ్స్ ముగింపు

హైదరాబాద్, నవంబరు 13— ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లో తమిళనాడు జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో నేడు ఆటకు రోజు సాయంత్రం నాలుగు గంటలకు మూడు వికెట్ల నష్టానికి 119 పరుగులు చేశారు.

వీరు మొత్తం 284 పరుగులు చేస్తే మ్యాచ్‌లో విజయం పొందుతారు.

తమిళనాడు జట్టులో జి.కృష్ణ, కృష్ణస్వామి, రమేష్ ఆడుతున్నారు.

ఇంకా మిగిలివున్న సమయంలో విజయానికి కావలసిన పరుగులు తమిళనాడు జట్టుకు సాధ్యమయే అవకాశాలు వున్నాయి. అందువల్ల హైదరాబాద్ జట్టు శనివారం మొదట ఇన్నింగ్స్ ఆడిక్కడానికి అవకాశం వున్నది.

హైదరాబాద్ జట్టు అంతకుముందు తమ రెండవ ఇన్నింగ్స్‌లో నేడు లంచ్ సమయానికి గంటముందు ఏడు వికెట్లకు 125 పరుగులు చేసి డిక్లేర్ చేశారు.

అజీజ్ హుసేన్ 45 పరుగులతో అజేయంగా వున్నారు.

స్కోరు వివరాలు: హైదరాబాద్ జట్టు మొదటి ఇన్నింగ్స్: 328.

తమిళనాడుజట్టు మొదటిఇన్నింగ్స్: 170.

హైదరాబాద్ రెండవ ఇన్నింగ్స్ అప్పాస అలీబేగ్, టి. వెంకటరాఘవన్ 18, జయంతిలాల్ ఎల్. టి. డబ్లు; టి. ప్రభాకర్ 11, ఎం. ఎల్. జయసింహా, టి. ప్రభాకర్ 6, మన్సూర్ అలీఖాన్, టి. వెంకటరాఘవన్ 9, నాగేశ్వరాచారి టి. ముకుంద్ 0, అజీజ్ అలీ టి. ముకుంద్ 23, అజీజ్‌హుసేన్ (నాటౌట్) 45, గోవిందరాజ్, రమేష్ 11, ఎక్స్‌ట్రాలు 7. మొత్తం ఎనిమిది వికెట్లకు 125.

వికెట్ల పతనం: 1-22, 2-26, 3-43, 4-43, 5-45, 6-99, 7-125.

బౌలింగ్ వివరాలు: ప్రభాకర్ 6-2-12-2, ముకుంద్ 11-4-21-2, వెంకటరాఘవన్ 12-5-2-37-2.

చేతన్ చౌహాన్ సెంచరీ

కొల్హాపూర్, నవంబర్ 13— కొల్హాపూర్ జిల్లాలో రంజీట్రోఫీ క్రికెట్ మ్యాచ్ ఆడుతున్న మహారాష్ట్ర జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 466 పరుగులు చేసి అంతా అవుటయ్యారు.

చేతన్ చౌహాన్ 187 పరుగులు చేసి అజేయంగా వున్నారు.

ముల్కీ రూల్స్ అమలుకు ప్రత్యేక సెక్రటేరియట్, డైరెక్టరేట్ల ఏర్పాటు

ఒక్కటే మార్గమని తెలంగాణా ఉద్యోగుల సూచన

హైదరాబాద్, నవంబరు 13— ముల్కీ నిబంధనలు యథాతథంగా అమలుజరుపుటకు తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేకంగా సచివాలయం శాఖాధిపతుల కార్యాలయాలు (డైరెక్టరేట్) ఏర్పాటు చేయడం ఒక్కటే మార్గమని తెలంగాణా ప్రాంతపు గజిటెడ్, నాన్-గజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యాచరణ సమితి కార్యవర్గం నేడు సూచించింది.

తెలంగాణా ఎన్. జి. వా. ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి, కార్యాచరణ సమితి సమావేశకర్త హోదాలో కార్యవర్గ సమావేశాన్ని నిన్న ఏర్పాటుచేసి ఈ నిర్ణయానికి వచ్చారు.

తెలంగాణా ప్రాంతపు శాఖలకు తెలంగాణా ప్రాంతం వారే అధిపతులుగా వుండాలనివారు సూచించారు.

ముల్కీ నిబంధనల పూర్తి అమలుకు డిసెంబరు మూడవ తేదీవరకు తగు నిర్ణయం తీసుకోనిచో ప్రత్యక్ష చర్య ప్రారంభించవలసి వస్తుందని కార్యవర్గ సభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సమావేశానికి తెలంగాణా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి డాక్టర్ సందన్ సింగ్, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. రాజలింగం, హైదరాబాదు ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. అనంతరెడ్డి వాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. ఓదయ్య హాజరయ్యారు.

"నేను సి.ఐ.ఎ. ఏజంటు"

న్యూఢిల్లీ, నవంబర్ 13— స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ పీలు మోడీ "నేను సి. ఐ. ఎ ఏజంట్"ను అని ప్రకటిస్తున్న ఒక బ్యాడ్జీని చేతికి తగిలించుకుని నేడు వచ్చినప్పుడు లోకసభలోని వామపక్ష, ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా నిరసన తెలిపారు.

సభ్యుడు ఒక పేళ సభవారిని నవ్వించదామనుకున్నా ఇది సభ్యుని గౌరవ ప్రతిష్ఠత్తులకు తగిన చర్య గాని, పార్లమెంటు హుందా తనానికి తగినది కాని కాదని అన్నారు.

అట్టి బ్యాడీలు ధరించడం సభ్యులకి తగదని స్పీకర్ అన్నారు.

ముల్కీ సమస్యపై సూత్రబద్ధమైన నిర్ణయం

కమ్యూనిస్టు పార్లమెంటరీ పార్టీ సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 13— ముల్కీ సమస్యపై ప్రభుత్వం త్వరగా "సూత్రబద్ధమైన నిర్ణయం" గైకొనాలని కమ్యూనిస్టు పార్టీ పార్లమెంటరీ పార్టీ సూచించింది.

నేడు పార్లమెంటు సమావేశాలు ప్రారంభమవుతున్నందున నిన్న సమావేశమైన పార్లమెంటరీ పార్టీ పార్లమెంటు పరిశీలనకు వచ్చే వివిధ అంశాలను ఎరిగించింది.

ఆంధ్ర, తెలంగాణా ప్రజలను సంప్రదించి పరిష్కారం సాధించాలని పేర్కొన్నారు.

విదేశీ పెట్రోలు కంపెనీల జాతీయకరణ జరగాలని దానికోసం,ఆందోళన జరపాలని పార్టీ నిర్ణయించింది.

జంటనగరాలపౌరులకు కొత్తరేషన్ కార్డులు

డిసెంబరు ఆఖరులోగా సరఫరా: మంత్రి వెల్లడి

హైదరాబాద్, నవంబరు 13— జంటనగరాల పౌరులకు వచ్చే నెలాఖరు లోపల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి నేడు ఇక్కడ విలేకరులకు చెప్పారు.

లోగడ జరిగిన ఏర్పాట్ల ప్రకారం హైదరాబాదు — సికింద్రాబాదు నగరాలలో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య ఓటరు నమోదు కార్యక్రమం వచ్చే నెలాఖరుకు పూర్తి అవుతుందని ఆశించబడిందని, అయితే ఈ లెక్కల సేకరణాదికారులు, ఉద్యోగులు తమకు అప్పగించిన పనిని నవంబరు 15 వ తేదీలోగా పూర్తి చేయడానికి విస్తారంగా కృషి చేస్తున్నట్టు మంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి తెలిపారు.

సౌత్ జోన్ రంజీట్రోఫీ డ్రా తో పూర్తి

హైదరాబాద్, నవంబరు 13— సౌత్ జోన్ రంజీట్రోఫీ పోటీలు నేడు హైదరాబాదు-తమిళనాడు మధ్య డ్రాతో పూర్తి అయ్యాయి.

ఆట ముగిసే సమయానికి తమిళనాడు జట్ట

వర్గీకృత ప్రకటనలు

కోర్టు నోటీసు

చీరాల సబుకోర్టులో O.S. 26/1972

Between

చిలుకూరి అప్పయ్య—వాది

మర్రి శ్రీరామమూర్తి వగైరాలు

—ప్రతివాదులు

ఈ నెంబరులోని నీవ ప్రతివాది అయిన సన్నిధి వెంకయ్యకు దావా నోటీసు విషయమై పేపరులో ప్రచురణ చేయవలసి నదిగా 16-11-72 తేదీకి వాయిదా వేసినారు. పై తెలిసిన ప్రతివాదికి గల ఆక్షేపణలు వాయిదా తేది పనిచేసే 11 గంటలకు సదరు కోర్టులో స్వయముగా గాని వకీలుద్వారా గాని హాజరయి తెలియపరుచుకోవలసినదిగా ఇందు మూలముగా ప్రచురణ చేయదమైనది.

మనుపల్లి రామనారాయణ,
వాది తరఫు అడ్వకేటు.

ప్రకటన

బొబ్బిలి మునిసిపల్ ఆఫీసు

Roc.No.1650/72-A2. D-7.10.72

31-7-72 తేదీన బొబ్బిలి పురపాలక సంఘములోని నెం. 125 యు గల తీర్మానములో ఎడ్వర్టయిజుమెంటు పన్ను విధింపు 1-4-73 తేదీ నుండి విధింపబడునదియు, సదరు విధింపుపై ఆక్షేపణలున్న యెడల 30 దినముల లోపున కమీషనరువారికి తెలుప వలసినదిగా 15-8-72 తేదీ ఆంధ్రజ్యోతిలో ప్రచురించినప్పటికి ఏ విధమైన ఆక్షేపణలు గాని, అభ్యంతరములుగాని రానందున, తీర్మానము నెం.247రు 30-9-72 తేదీన బొబ్బిలి పురపాలకసంఘమువారు సదరుపన్ను విధింపు కాయవర్తినారు. కాబట్టి ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడమైనది.

జి. వెంకట్రావు,
మునిసిపల్ కమీషనరు,
బొబ్బిలి.

తే 7.10.72.

ప్రకటన

గుంటూరుజిల్లా తెనాలి మెయిన్‌రోడ్ ఆయిరన్ కొట్లవద్ద కాపురస్తులైన నా పిన తండ్రి లేటు చుండూరు నాంచయ్యగారి భార్య కోటి రత్నమ్మ తి. 14.9.1972 న intestateగాను విస్మృతుగానుమరణించినది. మా తాతగారైన లేటు చుండూరు అన్నయ్యగారు స్వార్జితమైన, పాడియావత్తు స్థిరఆస్తులు సుమారు 45 సంవత్సరముల క్రిందటవి. వారి నలుగురుకుమార్తెలవంశీజే చేసికొని అనుభవించుచున్నారు. తాతగార్కి నేను ఒకడనే పౌత్రుడనయినందున మా పిన తండ్రులు ముగ్గురకు సంతతిలేనందునవారు, స్వార్జితపు ఆస్తులను అనుభవించుచు, నా తండ్రి, వారిసహోదరులు, పుత్రోత్సాహముతో బాల్యమునుండి నన్ను కడుప్రేమాతిశయములతో పెంచి పెదవానిని చేసిరి. కోటి రత్నమ్మగారి దహనసంస్కారాది క్రతువులు శాస్త్రోక్తముగా నా చేతనుపట్టడినవి. వారికి ఇరువురు మూగజీవులకలవు. వారు యావదాస్తులు నా పినతండ్రిగారి వారసులే నేను ఒక ముఖ్య బంధువు. వారసుడనైనందున నాకు సదరు ఆస్తులపై హక్కులుగలవు. సదరు ఆస్తులపై మరి ఎవ్వరికి లేని హక్కులు సృష్టించి అన్యాక్రాంతములు చేయప్రయత్నించిన అవి అన్నియు చెల్లనేరవనియు సదరు ఆస్తులపై నాకుగల హక్కునెంత మాత్రము భంగపరుచజాలవనియు, పై ఆస్తులను ఎవ్వరు క్రయము పొందుటకువీలులేదనియు ఇందు మూలముగా యావన్మందికి తెలియపర్చితి నైనది. ఇట్లు

చుండూరు వెంకట సుబ్రహ్మణ్యం,
తి. 13.11.72. విజయవాడ-3.

ప్రకటన

బొబ్బిలి మునిసిపల్ ఆఫీసు

Roc.No.917/72.E1. D-6.11.72

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారు వారి మెమో నెం. 2517/H 1/72.13-M. A. 16-9-72 తేదీల దాఖలా బొబ్బిలి మునిసిపాలిటీకి అర్బను లెవలప్‌మెంటు స్కీము క్రింద 1972-73 సంవత్సరం ప్రత్యేకముగా స్కీములకు, స్కామ్ ఎంట్రీలకు ఇండ్లు కట్టించుటకు ఒక ఇంటి 13 రూ. 2,000/- చొ॥ 14 ఇండ్లకు రూ. 28,000/-లు అప్పు మంజూరు చేయుటకు ఒప్పుకుంటి. బొబ్బిలి కౌన్సిలు వారు తమ తీర్మానం నెం. 188 31-10-72 తేదీల దాఖలా పాత కంపోస్టు స్థలములో స్కీములకు, స్కామ్ ఎంట్రీలకు ఇండ్లు కట్టించుటకుగాను గవర్నమెంటువారిని వారు విన్నవించిన ప్రకారం రూ. 28,000/-లు అప్పుగా మంజూరు చేయుటకు కోరుచు తీర్మానించిరి గాన సదరు విషయము ప్రకటించబడినది. ఈ ప్రకటన చేసిన తేదీ లగాయితూ 7 రోజులలోగా ఎవరికైనా ఎట్టి అభ్యంతరములున్నా, బొబ్బిలి మునిసిపల్ కమీషనరుగారికి తెలుపుతూ సకలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మునిసిపల్ పబ్లిసిటీ స్కీమును కార్యదర్శి, హైదరాబాద్ వారికి పంపకోరడమైనది.

మునిసిపల్ ఆఫీసు, బొబ్బిలి. 6-11-72. (సం) జి. వెంకట్రావు, కమీషనరు, బొబ్బిలి మునిసిపాలిటీ.

"ఆంధ్ర జ్యోతి"
సచిత్ర వారపత్రిక చదవండి

ఎనిమిది మందితో ఎ.డి.ఎం.కె.లెజిస్లేచర్ పార్టీ ఏర్పాటు

తమిళనాడు అసెంబ్లీలో

మద్రాసు, నవంబరు 12 — అన్నా డి. ఎం. కె. పార్టీకి చెందిన ఎనిమిది మంది శాసన సభ్యులు నిన్న సమావేశమై ఎ. డి. ఎం. కె. లెజిస్లేచర్ పార్టీని ఏర్పాటు చేసుకొని, దానికి నాయకులుగా, శ్రీ ఎం. జి. రామచంద్రన్‌ను ఎన్నుకున్నట్లు పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ కె. కృష్ణస్వామి నేడు ఇక్కడి విలేకరులతో చెప్పారు.

తాను, ఈ విషయాన్ని తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ స్పీకరికి నిన్న లిఖిత పూర్వకంగా తెలియచేశామ ఎ. డి. ఎం. కె. పార్టీ సభ్యులకు ప్రత్యేక స్థానాలు కేటాయించ వలసిందని కోరనని ఆయన తెలిపారు.

తూర్పు జర్మనీకి మైకా ఎగుమతి

ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, నవంబర్ 12— మూడు కోట్ల రూపాయల విలువగల మైకా ఎగుమతి చేయడానికి తూర్పు జర్మనీ సంస్థతో కేంద్ర ఖనిజాలు, లోహాల వాణిజ్య సంస్థ ఒక ఒప్పందం చేసుకొంది.

గత శుక్రవారంనాడు ఆసియా 72 వర్తక వాణిజ్య సంస్థ విభాగంలో ఆ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఆసియా వాణిజ్య ప్రదర్శనలో జరిగిన ఒప్పందాలలో ఇదే పెద్దది.

మైకా వాణిజ్య వాణిజ్యసంస్థ చేపట్టిన తరవాత చేసుకొన్న మొదటి దీర్ఘ కాలిక ఒప్పందం కూడా ఇదే.

మైకా ఎగుమతి త్వరలో ప్రారంభమౌతుంది. మూడు సంవత్సరాలలో ఈ ఒప్పందం పూర్తి అవుతుంది. 1973 లో 1.07 కోట్ల రూపాయల విలువగల మైకా సప్లయిచేస్తారు.

నవంబరు 13 వ తేదీ తూర్పు జర్మనీ జాతీయ దినోత్సవం కావడంవల్ల ఆ ఒప్పందం వార్తను ఇంతవరకు ఆపివుంచారు.

శ్రీమతి జి. చౌదేశ్వరికి డాక్టరేట్

తిరుపతి, నవంబరు 13 — "ఛాయావాదంలో కిరణ" అన్న అంశంపై పరిశోధన వ్యాసం సమర్పించిన శ్రీమతి జి. చౌదేశ్వరికి హిందీలో డాక్టరేట్ ఇవ్వడానికి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సిండికేట్ నిర్ణయించినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రకటన చేశారు.



న్యూఢిల్లీలో జరుగుతున్న ఆసియా వాణిజ్య ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్ విభాగంలోని లోపలి దృశ్యం

ముల్కీ వ్యతిరేకోద్యమం కొనసాగింపు— గుంటూరు సభలో వక్తల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 12— నేటి సాయంత్రం ఇక్కడ, గాంధీపార్కులో జరిగిన బహిరంగసభకు డాక్టర్ కె. సదాశివ రావు అధ్యక్షత వహిస్తూ రాజకీయంగా అప్రతిష్ఠపాలైన నాయకులు ప్రతిష్ఠకోసం ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు.

మహాసభల ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ వింజమూరి రాజగోపాలాచారి, ఇక్కడ రెండురోజులు జరిగిన సభల ఉద్దేశాలను వివరించి, వాటిలో ఆమోదింపబడిన తీర్మానాలను చదివారు.

శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రాంతంలోని విద్యార్థులు కాంతియుతంగా ముల్కీ వ్యతిరేకోద్యమ కొనసాగిస్తున్నందుకు హర్షం ప్రకటించారు. విద్యార్థులందరూ శ్రీ ఉద్యమంకొనసాగుతున్నదని, వారే లేకపోతే ఉద్యమమే లేదని అన్నారు. లక్ష్యసాధనకు ఈ ఉద్యమాన్ని ఇంకాకొనసాగించాలని విద్యార్థులనుకోరారు.

శాసనసభ్యుడు శ్రీ ఎ. శ్రీరాములు ప్రసంగిస్తూ విద్యార్థుల కృషిని ప్రశంసించారు. కాంగ్రెస్‌లో చీలికలు వచ్చిన సమయంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వెల్లడించిన అభిప్రాయాలను ఆయన ప్రస్తావించారు.

ముల్కీ సమస్యగురించి చర్చించడానికి తెలంగాణా ప్రాంతీయ సంఘం, ప్రాంతీయ కాంగ్రెస్ కార్యవర్గం, లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీల సమావేశాలను ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి ఇప్పుడు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారంగురించి చర్చించడానికి రాష్ట్ర శాసనసభ సమావేశాలను ఎందుకు ఏర్పాటుచేయరని శ్రీ ఎ. శ్రీరాములు ప్రశ్నించారు.

రాష్ట్రంలో వ్యాజ్యాన విధానాలు రద్దు కావాలని, ఆంధ్రులను బానిసలుగా, బంధీకృతులుగా చేయరాదని శ్రీ వి. వి. కె. రావు కోరారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలోనే హక్కుల పోరాటం కొనసాగాలన్నారు.

తర్వాత శ్రీయుతులు గంగాధరరెడ్డి, మొయినుద్దీన్, జి. పాండురంగారావు, ఎం. వెంకటేశ్వరరావు, ఎస్. వి. రాధాకృష్ణ మాట్లాడారు.

బందరులో ముల్కీ వ్యతిరేకాందోళన

విద్యార్థులచే ముఖ్యమంత్రి గడ్డిబొమ్మ దగ్ధం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, నవంబరు 12—స్థానిక విద్యార్థి బక్కకార్యవర్గజనసమితి ఆధ్వర్యాన ముల్కీ నిబంధనల వ్యతిరేక ఉద్యమం నేటినుంచి తారాస్థాయిని అందుకున్నది. సాయంత్రం సుమారు రెండువేల మంది విద్యార్థులు ఇక్కడ గొప్పగా ఊరేగింపు జరిపారు.

ఊరేగింపులో కళాశాలల విద్యార్థులు కూడా ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి గడ్డిబొమ్మను దహనం చేశారు.

రిలే నిరాహార దీక్షలో నేడు 14 మంది విద్యార్థినులు, 19 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

కోనేరు సెంటరులో జరిగిన బహిరంగ సభకు విద్యార్థి నాయకుడు శ్రీ మన్నకోట వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కింగంశెట్టి శ్రీధరనాయుడు, తూమాటి బాలకోటేశ్వరరావు, కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు సుంకర మురళీధరరావు, మాజీ శాసన సభ్యుడు బూరుగడ్డ నిరంజనరావు, తురగా వెంకటరావు, కృష్ణాజిల్లా వెనుకబడిన జాతుల సంఘం అధ్యక్షుడు కొనకళ్ళ గణపతి, డి. గోపీచంద్, సి. ఎల్. నర్సయ్యనాయుడు ప్రభృతులు ముల్కీ నిబంధనలపై తమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ ప్రసంగించారు. శ్రీ డి. ఎస్. ఆర్. కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. నిరాహారదీక్షలో పాల్గొన్న విద్యార్థులను శ్రీ నిహద్ ప్రసన్నాంజనేయులు పరిచయం చేశారు.

ముల్కీ నిబంధనల అమలుకు చర్యలు

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 13— సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ముల్కీ నిబంధనల అమలును సత్వరవర్యలు తీసుకోవాలనిరాష్ట్ర కేంద్రప్రభుత్వాలకువిజ్ఞప్తిచేస్తూ మధ్యభారత్ బోర్డు తెలంగాణా ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ ఆలోక్‌సింగ్ ఒక ప్రకటన చేశారు.

18 వందల సంవత్సరాల నాటి కలప గృహం

టోక్యో, నవంబరు 13—జపాన్‌లోని మట్సు యామాలో 1800 సంవత్సరాల నాటి పురాతన కలప గృహాన్ని కనుగొన్నట్టు జపాన్ శాస్త్రవేత్తలు తెలియజేశారు.

ఆ గృహం చెక్కుచెదరకుండా వుందని ఆ శాస్త్రవేత్తలు నిన్న తెలియజేశారు.

ఆ గృహం సుమారు ఏడు మీటర్ల పొడవు, 4.5 మీటర్ల వెడల్పు, 3.5 మీటర్ల ఎత్తు వుందని వారు తెలియజేశారు.

ఆ ఇల్లు అయిదు అడుగుల లోతున మాటిలో వున్నదని వారు చెప్పారు.

"ముల్కీ రూల్స్‌పట్ల భయం అనవసరం"

ఆంధ్ర ప్రాంతం ప్రజలకు డాక్టర్ చెన్నారెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 12—

ముల్కీ రూల్స్ గురించి సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పును చూచి ఆంధ్ర ప్రాంతం ప్రజలు ఎలాంటి భయానికి లోను కావలసిన పనిలేదని తెలంగాణా కాంగ్రెసు నాయకుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు ఇక్కడ జరిగిన ఒక సభలో అన్నారు.

రాజా వెంకట్రామారెడ్డి శతాబ్ద్యుత్సవాలు, రెడ్డి హాస్టల్ స్వర్ణోత్సవాల ముగింపు సభకు ఆయన అధ్యక్షత వహిస్తూ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

తెలంగాణా ప్రజాసమితికి అధ్యక్షుడుగా వ్యవహరించిన డాక్టర్ చెన్నారెడ్డి సభలో ఇంకా మాట్లాడుతూ, తెలంగాణా ప్రాంతంలోని ఏవ్యక్తికూడా రాష్ట్ర విభజన కోరడం లేదని ఆయన స్పష్టంచేశారు.

తెలంగాణా ప్రజలకు అన్యాయాలు జరిగినట్టు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కూడా అంగీకరించారని, అయితే ప్రధాని శ్రీమతి గాంధీ యిచ్చిన హామీని పురస్కరించుకొని రాష్ట్ర సమైక్యతను పరిరక్షించడానికి తాము కృతనిశ్చయులమైనామని ఆయన చెప్పారు.

డాక్టర్ చెన్నారెడ్డి, ఉపాధికల్పన గురించి ప్రస్తావించి తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ ఒక అభిప్రాయానికి వచ్చిందని, దీని దృష్ట్యా ఉభయ ప్రాంతాల ప్రజలు తమతమ ప్రాంతాలలో అందివచ్చే ఉద్యోగ అవకాశాలు పొందడానికి వీలు కలుగుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని ఉమ్మడి కార్యాలయాలలోని ఉద్యోగాల భర్తీలో రెండు ప్రాంతాలకు చెందినవారిని జనాభా ప్రాతిపదికపై నియమించవచ్చునని డాక్టరు రెడ్డి సూచించారు.

హైదరాబాదు నగరంలో నివసిస్తున్న ఆంధ్రులకు విద్యా, వైద్య సౌకర్యాలు కల్పించే విషయంలో అవసరాన్నిబట్టి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

తెలంగాణా నాయకులు 1951 సంవత్సరంలో పెద్దమనుషుల ఒప్పందం కుదుర్చుకునే సమయంలో తమకు స్వంత డబ్బు, ఉద్యోగ అవకాశాలు వుండాలని, ఆంధ్రులు వారి ఆర్థిక వనరులను, ఉద్యోగావకాశాలను ఉపయోగించుకోవచ్చునని స్పష్టంగా చెప్పారన్నారు.

నేషనల్ సేవింగ్స్ ఆథరైజ్డ్ ఏజెంట్స్ అసోసియేషన్

రాయవరంలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, నవంబరు 13— జాతీయ పొదుపు ఉద్యమ ప్రచార కార్యక్రమం 15 రోజులపాటు కొనసాగే ఉత్సవాలలో భాగంగా ఈ నెల ఏడవ తేదీన రాయవరం పంచాయతీ సమితి కార్యాలయంలో జరిగిన జాతీయపొదుపు పథకాలకు పెట్టుబడుల సేకరణకు అనుమతిపొందిన ఏజెంట్లు, తదితరుల సమావేశానికి సమితి బి. డి. వో. శ్రీ బి. రాజమోహన్‌రావు అధ్యక్షత వహించారు. తొలుత డిస్ట్రిక్ట్ అసిస్టెంట్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ కె. వి. రాఘవయ్య సభికులకు స్వాగతం చెప్పారు.

జాతీయ పొదుపు ఉద్యమం డిస్ట్రిక్ట్ అర్బన్ జైజ్ శ్రీ ఎం. రఘురామారావు (రాజమండ్రి) మాట్లాడుతూ, ఏజెంట్లు, పోస్టల్ సేవింగ్స్ గ్రూపులు జాతీయ పొదుపు పథకాలకు రెండు మూల స్తంభాల వంటి వారన్నారు. అదనపు రికరింగ్ డిపాజిట్ ఖాతాలను ప్రారంభించవలసిందని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

నేషనల్ సేవింగ్స్ ఆథరైజ్డ్ ఏజెంట్లు తమ ఇబ్బందులు, సమస్యలను పరిష్కరించుకోడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం అవసరం అని అన్నారు.

సమావేశంలో నేషనల్ సేవింగ్ ఆథరైజ్డ్ ఏజెంట్ల ఆసోసియేషన్ పేరిట ఒక సంఘం ఈ క్రిందివారితో ఏర్పాటైనది.

అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీయుతులు అప్పారావు సుబ్బారావు కె. జాన్‌విక్టర్- 15 రోజులపాటు కొనసాగే జాతీయ పొదుపు ఉద్యమ ప్రచార ఉత్సవాలలో తమ ఏజెన్సీలద్వారా పొదుపు పథకాలకు లక్ష రూపాయలమేరకు పెట్టుబడులు సేకరించడానికి ఆథరైజ్డ్ ఏజెంట్ల సంఘం నిశ్చయించింది.

శ్రీ ఎ. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని రాజీనామా

సిమ్లా, నవంబరు 13—హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షపదవికి శాసన సభ్యుడు శ్రీ కె. టి. లాల్ దులెయిల్ రాజీనామా ఇచ్చినట్టు మొన్న పి. టి. ఐ. కార్యాలయం ద్వారా తెలిసింది.

సాంస్కృతిక సమైక్యతా సాధన

మంత్రి శ్రీ మదన్ మోహన్ వివరణ

హైదరాబాద్, నవంబర్ 13—రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో సాహిత్య కార్యక్రమాలను విరివిగా ఏర్పాటు చేయడంద్వారా సాంస్కృతిక సమైక్యతను కాపాడవచ్చునని సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్ మొన్న సాయంత్రం కళాభవన్‌లో పేర్కొన్నారు.

రాష్ట్ర సంగీత నాటక అకాడమీ వారు ఏర్పాటుచేసిన జంటకవులు, తిరుపతి వెంకట కవుల శతజయంతి ఉత్సవ సందర్భంగా, ఆ కవుల రచనలు, వారిగురించి వివరించే వ్యాసాలతో ప్రత్యేకంగా ప్రచురించిన "నాట్యకళ"ను మంత్రి శ్రీమదన్ మోహన్ ఆవిష్కరించారు.

సభకు శ్రీ కె. వి. గోపాలస్వామి అధ్యక్షత వహించారు.

తిరుపతి వెంకట కవుల జీవిత, రచనా విశేషాలను వివరిస్తూ, డాక్టరు దివాకర్ల వెంకటావధాని ప్రసంగించారు.

అకాడమీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ కె.ఆర్. పరమహంస సభికులకు స్వాగతం చెప్పారు.

హక్కుల కోసం సమైక్య ఆందోళన

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల కార్మికులకు విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 13— తెలంగాణా ప్రాంతం లేక ఆంధ్ర ప్రాంతం ప్రజలు హక్కుల కోసం విడివిడిగా ఆందోళన కొనసాగించి తమ శక్తి యుక్తులను వ్యర్థం చేసుకొనే ఉభయ ప్రాంతాల ప్రజలు తమ హక్కులకోసం ఉమ్మడిగా సమైక్య ఆందోళనసాగించడం అవసరమని శ్రీశైలం కార్మికుల సంఘాలకు చెందిన ఇద్దరు ట్రేడ్ యూనియన్ నాయకులు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

హక్కులు సాధించుకొనడానికి సమైక్య ఆందోళన కొనసాగించాలని వారు ఉభయ ప్రాంతాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ ఇద్దరు నాయకులలో ఒకరు తెలంగాణా ప్రాంతానికి చెందిన కార్మిక సంఘ అధ్యక్షుడు, శ్రీ కె. ఎం. ఖాన్. మరి ఒకరు ఆంధ్రప్రాంతానికి చెందిన కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఎ. జె. మోహన్‌రావు.

శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులలో గాని, రాష్ట్రంలోని మరేప్రాంతానికి చెందిన ఇతర ప్రాజెక్టులలోనిగాని పనిచేసే కార్మికులను, ఉద్యోగులను ఉద్యోగాల నుంచి రిటైరు చేయడానికి అధికారులు తీసుకునే చర్యలను వ్యతిరేకంగా సమైక్య ఆందోళన కొనసాగించాలని వారు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ముల్కీ నిబంధనలను యథాతథంగా అమలు జరిపినా, లేక వాటిని పూర్తిగా రద్దు చేసినా రెండు ప్రాంతాలలోని నిరుద్యోగి రాష్ట్రంలోని మరేప్రాంతానికి చెందిన ఇతర ప్రాజెక్టులలోనిగాని పనిచేసే కార్మికులను, ఉద్యోగులను ఉద్యోగాల నుంచి రిటైరు చేయడానికి అధికారులు తీసుకునే చర్యలను వ్యతిరేకంగా సమైక్య ఆందోళన కొనసాగించాలని వారు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ముల్కీ నిబంధనలను యథాతథంగా అమలు జరిపినా, లేక వాటిని పూర్తిగా రద్దు చేసినా రెండు ప్రాంతాలలోని నిరుద్యోగి సమస్య పరిష్కారంకాదని వారు పేర్కొన్నారు.

కడపన రెండు దశాబ్దాలలో తయారు చేసిన తప్పుడు ప్లానులవల్ల ఇప్పుడు ఈ సమస్యలు ఉత్పన్నమయ్యాయని ఇవి స్వాధీనపరిగా ఉత్పన్నమైనవి కావని తెచ్చిపెట్టిన పన్ను అభిప్రాయాన్ని వారు వ్యక్తంచేశారు.

రాష్ట్ర సమైక్యతకై కృషి చేసే ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావులవద్ద విశ్వాసం వుంచవలసిందని శ్రీయుతులు కె. ఎం. ఖాన్, ఎ. జె. మోహన్‌రావు రెండు ప్రాంతాల కార్మికవర్గాలను కోరారు.

శ్రీ కె. వి. సంజీవరావుకు ఘనమైన వీడ్కోలు

హైదరాబాద్, నవంబర్ 13 — రాష్ట్ర శాసనసభా కార్యక్రమాలకు వెళ్ళే రిపోర్టర్ సంఘం మొన్న అసెంబ్లీ భవనాలలో జరిగిన సభలో పదవీ విరమణ చేస్తున్న తెలుగు రిపోర్టర్ శ్రీ కె. వి. సంజీవరావుకు ఘనమైన వీడ్కోలు నిచ్చింది.

శ్రీ సంజీవరావు ప్రముఖ నాయకుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యవద్ద పని చేశారు. తర్వాత అయిన పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో తెలుగు రిపోర్టరుగా స్థిరపడ్డారు.

తెలుగు షార్ట్‌హ్యాండ్‌ను అధునీకరణ చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారు.

తెనాలి మునిసిపాలిటీ ప్రకటన

1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 81 (1) బి 114, 115, 116, 117, 118, మరియు 119 సెక్షనుల క్రింద జారీ చేయబడిన ఎడ్వర్టైజ్‌మెంటు పన్ను విధింపు నిబంధనలకు లోబడి మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారి 22-3-1972 తేదీగల జి. ఓ. ఎం. ఎస్. నెం. 238 యం. ఎ. శాఖ్యర్యు ప్రకారము తెనాలి మునిసిపాలిటీవారు సదరు మునిసిపల్ ఏరియాలో ఈ క్రింది షెడ్యూలులో వివరించిన రేట్ల ప్రకారము ది. 1-4-73నుండిఎడ్వర్టైజ్‌మెంటు పన్నువసూలు చేయుటకు 10-1-72 తేదీగల నెం. 436 కౌన్సిల్ తీర్మానములో ఆమోదించియున్నారు. కనుక సదరు పన్ను విధింపు విషయమై యే విధమైన అభ్యంతరములు లేక సలహాలు ఉన్న యెడల ఈ నోటీసు ప్రచురించిన 30 రోజులలోపల తెనాలి మునిసిపల్ కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు గారికి లిఖితపూర్వకముగా తెలుపవచ్చునని 1965 వ సం॥ రపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షన్ 81 (2) లోని సబ్ సెక్షన్ ప్రకారము యావన్మందికి తెలియజేయడమైనది.

సదరు నెంబరు	వివరములు	సంవత్సరమునకు విధింపనుదేశించిన పన్నురేటు
1.	భూమి మీద, భవనముల గోడల మీద, బోర్డులమీద, స్థంభములు, కట్టడములు వగైరాల మీద దీపాలంకరణలేని ప్రకటనలకు	రు-పై
	(ఎ) ఒక చదరపు మీటరు పరిమాణమువరకు	18-00
	(బి) ఒక చదరపు మీటరుపైనుండి 2.50 చ. మీ. పరిమాణమువరకు	30-00
	(సి) ప్రతి అదనపు 2.5 చ. మీ. అందలి భాగమునకుగాని	30-00
2.	ఎడ్లబండ్లతో, గుర్రములతో లేక ఇతర జంతువులతో లాగబడే వాహనముల మీద మనుష్యులచే నైకిన్ను మరియు యితర వాహనములచే లేక ట్రామ్‌కారుచే మోయబడు దీపాలంకరణ లేని ప్రకటనలకు	
	(ఎ) 5 చ. మీ. పరిమాణమువరకు	120-00
	(బి) ప్రతి అదనపు 5 చ. మీ. లేక అంతకు తక్కువ పరిమాణమునకు	120-00
3.	వాహనములచే మోయబడు దీపాలంకరణగల ప్రకటన బోర్డులకు	
	(ఎ) 5 చ. మీ. పరిమాణమువరకు	240 00
	(బి) ప్రతి 5 చ.మీ. లేక అంతకు తక్కువ పరిమాణమునకు	240-00
4.	ఇరువైపుల మనుష్యులుండి మోయబడే దీపాలంకరణలేని బోర్డుల ప్రకటనలకు	
	(ఎ) ఒక చ.మీ॥ పరిమాణమునకు మించని ప్రతి ఒక బోర్డునకు	24-00
	(బి) ఒక చ.మీ. పరిమాణమునకుమించి 2.50 చ. మీ. విస్తీర్ణమువరకుగల ప్రతిఒక బోర్డునకు	48-00
	(సి) ఒక బోర్డునకు ప్రతి అదనపు 1.0 చ మీ. అందలి భాగమునకు	24-00
5.	ఇరువైపుల మనుష్యులుండి మోయబడే దీపాలంకరణగల ప్రకటన బోర్డులకు	
	(ఎ) ఒక చదరపు మీటరు పరిమాణమునకు మించని ప్రతి ఒక బోర్డునకు	48-00
	(బి) ఒక చదరపుమీటరు పరిమాణమునకు మించి 2.50 చ.మీ. వరకుగల ప్రతి ఒక బోర్డునకు	96-00
	(సి) ప్రతి అదనపు ఒక చదరపు మీటరు విస్తీర్ణమునకు లేక అందలి భాగమునకు	48-00
6.	భూమి మీద, భవనముల గోడలమీద లేక బోర్డుల మీద ప్రేమలమీద, స్థంభములమీద దీపాలంకరణగల ప్రకటనలకు	
	(ఎ) 0.20 చ.మీ. పరిమాణము వరకు	24-00
	(బి) 0.20 చ.మీ. మించి 0.50 చ.మీ. పరిమాణము వరకు	48-00
	(సి) 0.50 చ.మీ. మించి 2.50 చ.మీ. పరిమాణము వరకు	60-00
	(డి) ప్రతి అదనపు 2.50 చ.మీ. లేక అందలి భాగమునకు	60-00
7.	పబ్లిక్ ప్రదేశములో లాంతర్లు సైన్స్ ద్వారా గాని ఆ మాదిరి ఏ యితర సాధనముల వలనగాని ప్రజలకు తెరపై ప్రదర్శింపబడు ప్రకటనలకు	
	(ఎ) 0.50 చ.మీ. పరిమాణము వరకు	96-00
	(బి) 0.50 చ.మీ. మించి 2.50 చ.మీ. పరిమాణము వరకు	120-00
	(సి) ప్రతి అదనపు 2.50 చ.మీ. లేక అందలి భాగమునకు	120-00
7.	ఎ. సినిమా థియేటరులలో తెరపై ప్రదర్శింపబడు వాటికి	
	(1) స్లయిడ్సు (మామూలు మరియు రంగులలో గీసిన బొమ్మలు సైడుకు	54-00
	(2) షార్ట్సు, ట్రైలరు పిరియడులతో పాటు 150 మీ. పొడవు వరకు	156-00
	" 150 మీ. మించి 300 మీ పొడవువరకు	312-0
	" 300 మీ. పొడవు మించి ప్రతి 150 మీ. అందలి భాగమునకు	250-00
8.	వీధులకు అడ్డముగా పైన వ్రేలాడదీయు దీపాలంకరణ లేని ప్రకటనలకు	
	(ఎ) ఒక చదరపు మీటరు పరిమాణము వరకు	18-00
	(బి) ఒక చదరపు మీటరు మించి 2.5 చ. మీ. పరిమాణము వరకు	30-00
	(సి) ప్రతి అదనపు 2.50 చ.మీ పరిమాణమునకు అందలి భాగమునకు	30-00
	సరా: కమీషనరు గారిచే దామాషా ప్రకారము నిర్ణయింపబడిన ప్రదేశముల పన్నుగాక 8 వ అయిటమునందు చూపబడిన పన్ను అదనము	
9.	బోర్డులపై ఎటువంటి ప్రకటనలు చేయక, ఖాళీగా ఉండి ఎడ్వర్టైజరు పేరు లేదా అడ్రెసు యివ్వబడును. అవి ఉన్న దీపాలంకరణ లేని ఎడ్వర్టైజ్‌మెంటుకు	
	(

"ముల్కీ నిబంధనలను పూర్తిగా రద్దుచేయాలి"

ఆంధ్రప్రాంతంలో పలుతావులలో విద్యార్థుల, తదితరుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పోస్తున్నారు. నవంబరు 13— ఆంధ్ర ప్రదేశ్ సమైక్యతను కాపాడడానికి ముల్కీ నిబంధనలను పూర్తిగా రద్దు చేయడం ఒక్కటే మార్గమని నిన్న ఇక్కడి జరిగిన బహిరంగ సభ తీర్మానించింది.

ఇందుకు అనుగుణంగా వెంటనే పార్లమెంటు శాసనం చేయాలని కూడా ఆ బహిరంగసభ కోరింది.

ఆంధ్రప్రాంతం ప్రజల అభిప్రాయాలను ముఖ్యమంత్రికి నిర్భయంగా తెలియజేసినందుకు ఉపముఖ్యమంత్రిని, ఆంధ్ర మంత్రులను అభినందిస్తూ ముల్కీ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రికి అధికారమిస్తూ ఆంధ్ర మంత్రులు లిఖిత పూర్వకంగా ముఖ్యమంత్రికి ఇచ్చిన లేఖను వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ సభ కోరింది.

సభకు శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షత వహించారు. డాక్టరు చంద్రమౌళి ప్రసంగిస్తూ మొత్తం రాష్ట్రానికి వర్తించే కార్యాలయాలను వెంటనే ఆంధ్ర ప్రాంతానికి తరలించాలని కోరారు. సభతో ముచ్చర్ల పార్టీ మాజీ చైర్మన్ శ్రీ ఎన్. శ్రీనివాసరావు, శ్రీ అలపాటి కోటేశ్వరరావులు కూడా ప్రసంగించారు.

బాపట్లలో విద్యార్థుల నిరాహారదీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, నవంబరు 13— బాపట్ల ఆర్ట్స్ కాలేజీకి చెందిన ముగ్గురు విద్యార్థులు-పి. ఎస్. నారాయణ, సి. బి. డబ్ల్యు. సుబ్రహ్మణ్యం, బంగారూరి శేషయ్య-విన్న నిరాహారదీక్ష ప్రారంభించారు. వీరు మూడు రోజులపాటు నిరాహారదీక్ష చేశారు.

18 వ తేదీలోపుగా ముల్కీ నిబంధనలను రద్దుచేయకపోతే ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించగలమని విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ చల్లా ప్రభాకరరావు తెలియజేశారు.

హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ నిలిపివేత

విద్యార్థులు హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలును మొన్న రాత్రి 9 గంటల నుంచి తెల్లవారుజామున రెండు గంటలవరకు నిలిపివేశారు.

బాపట్ల ఆర్ట్స్ కాలేజీ కమిటీ కార్యదర్శి శ్రీ ఎం. శేషగిరిరావు నిరాహార దీక్ష జరుపుతున్న విద్యార్థులకు పూలమాలలు వేశారు.

సాలూరులో ప్రదర్శన

సాలూరు, నవంబరు 13— సాలూరు జూనియర్ కాలేజీ విద్యార్థులు మొన్న ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా పెద్ద ఊరేగింపు జరిపారు. వారు ముల్కీ నిబంధనలు చేసిన ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను తగులబెట్టారు.

'మరల ఢిల్లీ, మరల హైదరాబాద్, మరల.....'

నాయుడు వ్యవహారం తగదని నరసాపురం చైర్మన్ హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, నవంబరు 13— "రంగం మరల ఢిల్లీకి మారింది. అక్కడ పరిష్కారం కాదు. మరల హైదరాబాద్ వస్తారు. ఇక్కడ సమస్య ఒక కొలిక్కి రాదు. మళ్ళీ ఢిల్లీ అంటారు. ఇలా సమస్యను సమస్యగానే వుంచి పెద్దలు కాలక్షేపం చేస్తున్నారు. నాయకులకు నానుడు వ్యవహారం తగదు. ఏదో ఒకటి వెంటనే తేల్చకుంటే రోజు గడవనక్కలది ఉద్రిక్తత హెచ్చుతూనే వుంటుంది" అని బ్రమ్మ గోదావరిజిల్లా నరసాపురం మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ చెమర్తి లక్ష్మణరావు నేడొక ప్రకటనలో హెచ్చరించారు.

భద్రత కమిటీ నివేదికను, పెద్దమనుషుల ఒప్పందం పూర్తి పాఠాన్ని, ప్రభుత్వం ఇచ్చిన ఖర్చులను అధికారయుతంగా ప్రకటించి, ప్రజలకు నిజా నిజాలను తెలియచేయవలెనని, ఈ విషయంలో పార్టీ వివక్షత లేకుండా నాయకులందరితోను చర్చించవలెనని. అవసరమైతే ప్రజాభిప్రాయ సేకరణ జరపవలెనని శ్రీ లక్ష్మణరావు విజ్ఞప్తిచేశారు.

నాయకులందరు ముఖ్యంగా గ్రూపు తతాంగాలు వదలి ఏకోన్ముఖంగా కృషి సల్పవలెనని, ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రతి జిల్లా పరిషత్తు, సమితి, పంచాయతీలు, పురపాలక సంఘాలు, ప్రజాహిత సంస్థలవారు లక్షణమైన సమావేశాలను జరిపి, తమ వైఖరులను స్పష్టీకరించవలెనని అయన విజ్ఞప్తి చేశారు.

దుఖిరపాడులో శ్రీమతి సత్రా సీతామహాలక్ష్మి మృతి

దుఖిరపాడు, నవంబరు 13— తమిళనాడు దుఖిరపాడులో శ్రీమతి సత్రా సీతామహాలక్ష్మి ఎనిమిదిన్నర నేడిన అనారోగ్యంతో మృతిచెందారు.

ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె, ఎనిమిదుగురు మనవళ్లు, ఒక మనవరాలు వున్నారు.

ప్రజలు, ప్రభుత్వం అనుసరించాలి. సత్తం కలిగించిన రీతిలో విద్యార్థులు తమ ఉద్యమాన్ని కేంద్రీకరించవలెనని. అదే సమయంలో విద్యలో వెనుకబడిపోకుండా వారు చూసుకోవలెనని కూడా ఆయన విజ్ఞప్తిచేశారు.

ఉద్యోగుల నియామకాలలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలవారికి 2:1 అనే రేషియో తలక్రిందులైనట్టు కనపడుతున్నదని. ఈ విషయమై దర్యాప్తు జరిపించవలెనని శ్రీ లక్ష్మణరావు కోరారు.

రాజధాని లోపల తెలంగాణా పట్టణాలలో తరచు "ఆంధ్రులు వెళ్ళిపోవాలి" అనే నినాదం వినిపిస్తున్నదని, వారు కూడా ఆంధ్రులే అనే విషయాన్ని మరచిపోరాదని. నినాదాలు, మాటలు అవమానకరంగా, దురుసుగా వుండడం ఉద్యమాలకు హుందాతనం కాదని నరసాపురం మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ హితవు చెప్పారు.

బందరు సమితి తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, నవంబరు 13— రాష్ట్ర సమగ్రతకు ప్రమాదకరంగా పరిణమించిన ముల్కీ నిబంధనలను రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ బందరు పంచాయతీ సమితి తీర్మానం చేసింది.

ఆంధ్రులకు న్యాయం జరిగేటట్టు చూడాలని లేదా అనంతర పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యతవహించవలసి వుంటుందని హెచ్చరించారు.

పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశానికి అధ్యక్షులు శ్రీ బి. పి. నందనరావు అధ్యక్షత వహించారు.

ముల్కీ రద్దు లేదా రాష్ట్ర విభజన

పశ్చిమ గోదావరి జిల్లాలో యువకుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, నవంబరు 13 — ముల్కీ నిబంధనలు రద్దుచేయాలని, లేదా తెలంగాణానుంచి వేరుపడి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలనే ఆందోళన యువకులలో నానాటికీ ప్రబలుతున్నది. కోస్తాజిల్లాల అభివృద్ధి విషయంలో ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చేశారన్న ఆరోపణలు కూడా వినవస్తున్నాయి. ముల్కీ నిబంధనల అమలు కోసం తెలంగాణాలో ఆందోళనలు జరగడం పరిపాటి అయిందని, రాష్ట్ర సమగ్రత పేరుతో కోస్తా ప్రజలను బలి పశువులుగా చేయరాదని కొందరు చెబుతున్నారు. విద్యార్థుల ఆందోళన బలంగా పశ్చిమ గోదావరిజిల్లాలో రైళ్ళు, బస్సులు అరవ్యంగా నడుస్తున్నాయి.

"షరతులు లేకుండా రాష్ట్ర సమగ్రత"

మాజీ శాసనసభ్యుడు శ్రీ ఎస్. జగన్నాథం ప్రకటన

నరసరావుపేట, నవంబర్ 13 — ముల్కీ సమస్య విషయంలో ప్రధాని శ్రీమతి గాంధీకి సహా పెద్ద పెద్ద నాయకులు ఇంతవరకూ ఒక నిర్ణయానికి రాలేకపోవడంలో కారణం కనిపించడం లేదని మాజీ శాసనసభ్యుడు శ్రీ ఎస్. జగన్నాథం ఒక ప్రకటన చేశారు.

"రాజ్యసభలో ఓడిపోయినా, రాజకరణాలను రద్దు చేయాలిగిన ప్రధానికి, మా సంస్కరణల విషయంలో శాసనం తేలగిన ముఖ్యమంత్రికి ఇది ఏమంత పెద్ద సమస్యకాదు. తెలంగాణా ఎస్. జి. టీలు, విద్యార్థులు ముల్కీ నిబంధనలను మొత్తంగా అమలు పరచాలని లేదా ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలని పట్టుబడుతున్నప్పుడు, ఆంధ్ర మంత్రులు ఎందుకు మిన్నకుంటున్నారు? ముల్కీ-సమస్య అనేది ప్రధానంగా ప్రభుత్వోద్యోగులకు, విద్యార్థులకు సంబంధించినది. అంతేకాని కేవలం కొంత మంది మంత్రులకు సంబంధించినట్టిది కాదు. అందువల్ల ఉద్యోగులకు, విద్యార్థులకు అంగీకారం కాని ఏ పరిష్కారమైనా తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. రాజధానిలో ద్విభాషా రేజీ వారుగా వుండడానికి ఆంధ్రులు అంగీకరించరు. ఎటువంటి షరతులు లేని రాష్ట్ర సమగ్రత కాని, లేదా రాష్ట్ర విభజన గాని ఒక్కటే పరిష్కారమార్గం" అని శ్రీ జగన్నాథం ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

రాష్ట్ర విభజనకోసం పెద్దఎత్తున పోరాటం

కర్నూలు సమావేశంలో శ్రీ రుక్మాంగదరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, నవంబర్ 13— వివిధ కళాశాలల విద్యార్థులు, ఉద్యోగులు, లుబుకుడు లతో కూడిన ఒక సమావేశం నిన్న ఇక్కడి ఎస్. జి. టి. బోర్డులో జరిగింది. రోషిర్జు నాయకులు శ్రీ రుక్మాంగదరావు ప్రసంగిస్తూ, రాష్ట్ర విభజనకోసం పట్టుగా స్థిరమైన కార్యాచరణతో పెద్దఎత్తున పోరాటం చేయవలసి వుంటుందని చెప్పారు.

స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ ఎ. ఎస్. వీరాచారి ప్రసంగిస్తూ, ఒకప్రక్క తెలంగాణా మంత్రులు ముల్కీ నిబంధనలను అమలు జరపాలని గట్టిగా పట్టుబడుతుంటే, ఆంధ్ర మంత్రులు ఏక నిర్ధిష్ట వైఖరిని అవలంబించడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. గుంటూరులో 18, 19 తేదీలలో జరగనున్న ప్రత్యేక ఆంధ్ర మహాసభలో పాల్గొనవలసినదని ఆయన రాయలసీమ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కిసాన్ నాయకులు శ్రీ డి. సాంబయ్య మాట్లాడుతూ, ముల్కీ నిబంధనలను మొత్తంగా రద్దు చేసేవరకు, లేదా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేవరకు ఆందోళన కొనసాగాలని చెప్పారు.

మధ్యేమార్గాన్ని కోరుతున్న ఆంధ్ర మంత్రులు రాజీనామా చేసి, ఈ అంశంపై తిరిగి ఎన్నికలలో పోటీ చేయాలని విద్యార్థి నాయకులు శ్రీ సాంబశివరావు సవాలు చేశారు. తొలుత స్థానిక విద్యార్థి నాయకులు శ్రీ మార్కండేయ కర్మ స్వాగతం చెప్పారు. మరొక విద్యార్థి నాయకులు శ్రీ రామానుజం కూడా ప్రసంగించారు.

విజయవాడలో సభ

విజయవాడ, నవంబరు 13— ఆంధ్రప్రదేశ్ సమగ్రతకు ఎదురవుతున్న చిక్కులు గురించి అభ్యుదయ వేదిక ఆధ్వర్యాన స్థానిక గాంధీనగరం రోటరీ అడిటోరియంలో 15 వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ అధ్యక్షతన సభ జరుగుతుంది.

కృష్ణాజిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రారంభించే ఈ సభలో డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు, సర్వశ్రీ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, మహమ్మద్ ఇబ్రహీం, హరి అనంత పద్మనాభశాస్త్రి, ఎం. శ్యామజీ, డి. బాబయ్య, కొర్లి దాలి నాయుడు, యలమంచిలి చంద్రశేఖర్ ప్రభృతులు ప్రసంగిస్తారు. సభలో కొన్ని తీర్మానాలు చేస్తారు.

ముల్కీ సమస్యపై పరిష్కారంపట్ల కర్ణాటక ప్రజల ఆసక్తి

శ్రీ వీరేంద్రపాటిల్ వివరణ

హైదరాబాద్, నవంబరు 13— ముల్కీ నిబంధనలు-తెలంగాణా సమస్యపై కేంద్ర ప్రభుత్వంచేపే పరిష్కారంకోసం పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో భాగమైన కర్ణాటక ప్రాంతం ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారని మైసూరు పాత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరేంద్ర పాటిల్ నిన్న చెప్పారు.

ఢిల్లీ వెడుతూ బీగంపేట విమానాశ్రయం కొద్దిసేపు ఆగిన శ్రీ పాటిల్, ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పు పరిశీలించలేదని. మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాలు వెనుకబడిన తనం, చారిత్రక స్థితి దృష్ట్యా, ముల్కీ నిబంధనల సమస్య పరిష్కారం గురించి ఎదురుచూడడం సహజమేనని ఆయన అన్నారు.

సాలూరులో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

సాలూరు, నవంబర్ 13— సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ముల్కీ నిబంధనల అమలుకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి బట్టలో శ్రీయుతులు మేకల వెంకటరావు, పాకేటి వెంకటరావు, వద్ది సంజీవరావులు పాల్గొన్నారు.

విశాఖలో విద్యార్థుల నిరాహార దీక్ష

విశాఖపట్నం, నవంబరు 13— ముల్కీ నిబంధనల అమలుకు వ్యతిరేకంగా స్థానిక మిషన్ ఎస్.ఎస్. కళాశాలకు చెందిన విద్యార్థులు శ్రీ జి. నాగేశ్వరరావు, శ్రీ టి. శాంతారావులు నిన్న ఇక్కడ ఎల్లమ్మతోట జంక్షన్ వద్ద నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

విశాఖపట్నంలోని అన్ని కళాశాలలోను విద్యార్థుల విపక్షి ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నది.

చీరాలలో అఖిల పక్ష సభ

విద్యార్థులపై లాఠీఛార్జి ఖండన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, నవంబరు 13— శాంతియుతంగా ఆందోళనచేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని ఖండిస్తూ, అందుకు బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలని కోరుతూ నిన్న రాత్రి ఇక్కడ జరిగిన అన్ని రాజకీయ పక్షాల సమావేశంలో తీర్మానించారు. శ్రీమతి ఎం. వి. సుబ్బమ్మ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు, శ్రీ స్వర్ణ రామకృష్ణయ్య, ముల్కీ నిబంధనలను అమలుపరిస్తే ఏర్పడే పరిస్థితుల తీవ్రతను వివరించి, రాష్ట్ర విభజన మినహా గత్యంతరం లేదని చెప్పారు. ప్రజాభిప్రాయాన్ని మన్నించి పార్లమెంటు ఉభయ కొనసభల సభ్యులు రాజీనామాచేయాలని ఈ సమావేశంలో కోరారు. కేంద్ర రిజర్వు పోలీసు దళాలను ఉపసంహరించాలని ఉపన్యాసకులు కోరారు.

శ్రీయుతులు ప్రగడ కోటయ్య, ఎం. వి. రామమూర్తి, శివప్రకాశ్, జి. ఆనందరావు, ఎస్. చంద్రమౌళి ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

తుఫూరుపాలెంలో నిరసన ప్రదర్శన

ఇక్కడికి సమీపంలో వున్న తుఫూరు పాలెంలో విద్యార్థులు, బాలురు ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా పెద్ద ఊరేగింపు జరిపి, ముఖ్యమంత్రి గడ్డిబొమ్మను తగులబెట్టారు.

రాష్ట్ర సమగ్రత సభలో ప్రత్యేకాంధ్ర మహాసభలో ప్రత్యేక సంచిక విడుదల

గుంటూరు, నవంబరు 13— షరతులు లేని సమైక్య ఆంధ్రప్రదేశ్, లేదా స్వేచ్ఛా పూర్వక సత్వర రాష్ట్ర విభజనకు కోరుతూ 18, 19 వ తేదీలలో గుంటూరులో జరుగనున్న ప్రత్యేకాంధ్ర మహాసభ సందర్భంగా సమగ్రమైన సావనీరును ప్రచురించనున్నారు.

న్యూఢిల్లీ, నవంబరు 13— అఖిల భారత గాయకుడిగా ముగ్గురు లతలకు యిద్దరు పేరిలు మొన్న సాయంత్రం రెడ్ క్రాస్ హాలు లోపలి ఓపెనింగ్ లో లతలపై పంచి ఇచ్చినట్లు వచ్చారు.

'నిష్పాక్షికంగా ముల్కీ నిబంధనల అమలు'

మంచిర్యాలలో మంత్రికి విద్యార్థుల విజ్ఞాపన

మంచిర్యాల నవంబరు 13— నిన్న ఉదయం ఇక్కడ అన్ని విద్యాసంస్థల విద్యార్థి ప్రతినిధులు విద్యార్థి కార్యాచరణ శాఖ్యాలిక కన్వీనర్ శ్రీ జి. ప్రభాకరరావు నాయకత్వాన మంత్రి శ్రీ పి. నరసారెడ్డిని నిన్న ఇక్కడ బి. ఎస్. టి. యు. పి. మహాసభలకు వచ్చిన సందర్భంగా కలుసుకొని సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ముల్కీ నిబంధనలను నిష్పాక్షికంగా అమలుజరుపవలెనని వినతిపత్రాన్ని సమర్పించారు.

సుప్రీంకోర్టు తీర్పును ఎలాంటి మార్పులు లేకుండా అమలుజరపవలెనని వారు కోరారు.

ఆంధ్ర ప్రాంత మంత్రులు అవలంబిస్తున్నరీతిలో తెలంగాణా మంత్రులు కూడా పట్టుదల వహించక, దృఢనిశ్చయం తీసికొని "ముల్కీ నిబంధనలను అమలుపరచవలెనని బాహాటంగా ప్రకటించవలెనని వీరు విజ్ఞప్తి చేశారు.

చిలకలూరిలో సమ్మె

చిలకలూరి, నవంబరు 13— నల్లగొండ జిల్లా చిలకలూరిలోని పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఆధ్వర్యాన మొన్నటి నుంచి నిరవధిక సమ్మెను ప్రారంభించారు.

ఈ సందర్భంగా సంపూర్ణ హర్తాళ్ జరిగినది.

ముల్కీ నిబంధనలను తక్షణమే అమలు జరపవలెనని వారు కోరుతున్నారు.

కందుగుల యువజన సంఘం

కందుగుల, నవంబరు 13— కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకా కందుగుల నవోదయ యువజన సంఘం కార్యవర్గ అత్యవసర సమావేశం పంచాయతీ కార్యదర్శి శ్రీ పి. రాంరెడ్డి అధ్యక్షతన మొన్న జరిగినది. రాష్ట్రంలో ప్రస్తుత నిష్ట పరిస్థితిని సమీక్షించారు. పెక్కుమంది ప్రముఖులు మాట్లాడారు.

ముల్కీ నిబంధనలను యథాతథంగా అమలుపరచవలెనని లేదా ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పరచవలెనని వీరు కోరారు.

మిర్యాలగుడాలో చర్చా మండలుల కన్వీనర్ల శిక్షణ శిబిరం

మిర్యాలగూడా, నవంబరు 13—మిర్యాలగుడా పంచాయతీ సమితిలోని చర్చా మండలుల కన్వీనర్ల శిక్షణ శిబిరాన్ని ఇటీవల మూడు రోజులు నిర్వహించారు.

జిల్లా శిక్షణ కేంద్రానికి చెందిన శ్రీమతి కాంతమ్మ అడిషనల్ శ్రీ సత్యనారాయణ కన్వీనర్ల శిక్షణ యిచ్చారు.



సమాచార శాఖ మచిలీపట్నంలో నిర్వహించిన నాటకాల పోటీలో "పగ" నాటకానికి ఉత్తమ ప్రదర్శన బహుమతి పొందిన ట్రెజరీ ఆర్ట్స్ వారికి షీల్డును బహూకరిస్తున్న జిల్లా కలెక్టర్ సతీమణి శ్రీమతి నిర్మల కుమారస్వామిరెడ్డి

1,600 కుటుంబాలకు పెక్కు అంతస్తుల భవనాలు

విశాఖపట్నంలో ముురికివాడల నిర్మూలనకు కలెక్టరు పథకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, నవంబరు 13— పట్టణం అభివృద్ధికి కొన్ని పథకాలను రూపొందించే నిమిత్తం మొన్న జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎస్. అవంటు, పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ జి. వి. రమణ, కొంతమంది ప్రభుత్వోద్యోగులు పట్టణంలోని వలు ప్రాంతాలను సందర్శించారు.

ప్రస్తుతం పట్టణంలోని మూడు ట్రాఫిక్ పాయింట్లను అభివృద్ధిచేయడం, రామకృష్ణ మిషన్ బీచ్‌వద్ద లాన్‌ను ఏర్పాటుచేయడం వీరి దృష్టిలో వున్నాయి.

ప్రస్తుతంవున్న బస్సు స్టాండును వచ్చే నెల 15వ తేదీ లోపుగా వేరొక చోటకు మార్చి, అక్కడ ప్రయాణీకులకు తగు వసతులను ఏర్పాటుచేయడానికి నిర్ణయించారు.

పట్టణంలోని కొబ్బరితోట, ధర్మవరం ముురికివాడలను నిర్మూలించి అక్కడ సుమారు 1600 కుటుంబాలకు సరిపోయే అనేక అంతస్తుల గల భవనాలను రు. 2.5 కోట్ల ఖర్చుతో దీర్ఘకాలిక ప్రణాళికగా రూపొందించడానికి జిల్లా కలెక్టరు నిర్ణయించారు.

పట్టణంలో అనేకచోట్ల రహదారులను ఆక్రమించి కట్టిన కట్టడాలను నిర్మూలించడానికి పూనుకొంటున్నారు.

అన్ని రకాలుగా ఉపయోగపడేలా 16 ఎకరాల స్థలంలో ప్రస్తుత బస్ స్టాండ్‌వద్ద స్టేడియమును, హాలును కట్టడానికి కూడా వీరు నిర్ణయించారు.

పట్టణం అభివృద్ధికి కలిగే ఇతర ఆటంకాలను కలెక్టరు, మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్, ఇతర ప్రభుత్వోద్యోగులు చర్చించారు.

పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితులకు కమిటీ సిఫారసులు

పరశురామనాయుడు ప్రకటన

పార్వతీపురం, నవంబరు 13— పట్టణ ప్రాంతంలోని ఆస్తులకు పరిమితులు విధించడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలక సంఘం చేసిన ప్రతిపాదనలపై కాంగ్రెసు పార్టీ చేసిన వ్యాఖ్యానాలు విచారకరంగా వున్నట్టు పేర్కొంటూ రాష్ట్ర ప్రోగ్రెసివ్ డెమొక్రాట్స్ నాయకుడు, శాసన సభ్యుడు శ్రీ నిహెచ్. పరశురామనాయుడు ప్రకటన చేశారు.

పరిశీలక సంఘం తన ప్రతిపాదనలలో పట్టణ ప్రాంతాలలోని హోటళ్ళు, సినిమాలు, సుగర్ ఫ్యాక్టరీలు, మొదలైన వాటిని అర్బన్ ఆస్తుల పరిమితుల నుంచి మినహాయించాలని సూచించినకారణాన ఈ సంస్థరణల విషయంలో ప్రభుత్వం, అధికార పార్టీలు అవలంబిస్తున్న వైఖరి స్పష్టం కావడానికి వీలుకలిగిందని అన్నారు. అర్బన్ ప్రాంతాలలోని ఈ సంస్థలు పెద్ద తనగారాలుగా రూపొందాయని. ఇవి ప్రజలను దోచుకుంటున్నదున్న అని ప్రాయాన్ని శ్రీ పరశురామనాయుడు వ్యక్తంచేశారు.

వీటికి పరిమితులు వర్తింపచేయునపుడు ఇక అర్బన్ ప్రాంతాలలో పరిమితులు విధించడానికి మిగిలివుంటే ఆస్తుల గురించి కమిటీ తన ప్రతిపాదనలలో వివరించలేదని ఆయన అన్నారు. వేతనాలు, జరాసులు, అదాయాల గురించి ప్రతిపాదనలో ప్రస్తావించలేదని శ్రీ పరశురామ నాయుడు పేర్కొన్నారు.

జంట నగరాలలో ఇద్దరు మోటార్ సైకిళ్ళ దొంగల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13 — జంట నగరాలలో గత మూడు మాసాలుగా జరుగుతున్న మోటార్ సైకిళ్ళ దొంగతనాలకు కారకులైన ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసినట్టు పోలీసు నగర నేర పరిశోధన విభాగం డిప్యూటీ కమిషనర్ శ్రీ ఇస్మాయిల్ పుల్లన్న ఇటీవల ఇక్కడ వెల్లడించారు.

సికింద్రాబాద్‌లో బి. ఆమోస్ అను మెకానిక్ రాజదూత్ మోటార్ సైకిల్‌ను అమ్మజూపుతుండగా పోలీసు శాఖకు చెందిన ఒకరు కొనుగోలుదారుగా వెళ్ళి, అరెస్టు చేసినట్టు ఆయన తెలియజేశారు.

అదే విధంగా జాన్ మోటార్ సైకిల్‌ను అమ్మజూస్తున్న దీపుభట్టాచార్జీకూడా అరెస్టు చేసినట్టు ఆయన చెప్పారు.

మాజీ కార్మికమంత్రి శ్రీ సంజీవరెడ్డి విమర్శ

హైదరాబాద్, నవంబర్ 13— నాదారం లోని యునైటెడ్ ప్రెస్ కంపెనీ, మెకెంజీ కంపెనీలవద్ద సమ్మెచేస్తున్న కార్మికులపై పోలీసులు కడచిన గురువారంలాఠీఛార్జి జరిపినట్టు రాష్ట్ర బి. ఎస్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ బి సంజీవరెడ్డి ఆరోపించారు.

ముగురు స్త్రీలతోసహా పదిమంది కార్మికులకు గాయాలు తగిలాయని ఆయన చెప్పారు. కార్మికుల న్యాయమైన ఆందోళనను ప్రభుత్వం మరుక్షణమే అణచివేయడానికి పోలీసులను ఉపయోగించి అణచివేస్తున్నదని ఆయన విమర్శించారు.

కాకినాడలో జాతీయ గ్రంథాలయ సప్తాహం

కాకినాడ, నవంబరు 13— తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యాన ఇక్కడి కేంద్ర గ్రంథాలయం నవంబరు 14 నుంచి 20 వ తేదీవరకు అఖిలభారత జాతీయ గ్రంథాలయ వారోత్సవం జరుగుతున్నది.

వారం రోజులపాటు జరిగే ఈ ఉత్సవంలో విద్యా కవితాగోష్ఠులు, సాహిత్య చర్చలు ఏర్పాటుచేశారు. పెక్కు మంది రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారు.

ఈ సందర్భంగా యువతీ యువకులకు, బాలబాలికలకు వేరు వేరుగా వక్తృత్వం పోటీలను కూడా నిర్వహిస్తున్నారు.

సింగరేణి కాలరీస్‌లో బొగ్గు ఉత్పత్తి

ప్రతి నిమిషానికి 10.75 టన్నులని వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 13—ప్రభుత్వ ఆధీనంలోని సింగరేణి కాలరీస్‌లో నిమిషానికి 10.75 టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతున్నదని అధికార లెక్కలనుబట్టి తెలుస్తున్నది.

నిమిషానికి 10.75 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడమేగాక, గంటకు 171 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి కూడా ఉత్పత్తి చేస్తున్నది.

ఈ కాలరీస్ వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రు. 37.01 ఆదాయం లభిస్తున్నది. కాలరీస్‌లో ఖర్చు నిమిషానికి రూ. 384.85 లు అవుతున్నది. ఈ ఖర్చులో ప్రమాదాల నివారణకు ప్రతి నిమిషం చేసే ఖర్చు రూ. 3.8 లు కూడా వుంటుంది.

హైదరాబాద్‌లో ఓరియంటల్ కాలేజి విద్యార్థుల సమ్మె విరమణ

హైదరాబాద్, నవంబరు 13—గత నెల రోజులుగా సమ్మె జరుపుతున్న ఇక్కడి ప్రభుత్వ దంతవైద్య కళాశాల విద్యార్థులు సమ్మె విరమించారు.

తమ కోర్కెలను ప్రభుత్వం పాక్షికంగా అమోదించిందని కళాశాల విద్యార్థి కార్యాచరణ సంఘం ప్రకటన చేసింది.

మూడు సంవత్సరాలు చదువుకు బాలురా ప్రవాస కార్యాలయాలలో 25 మంది అసిస్టెంట్ డెంటల్ సర్జన్‌లను నియమించడానికి, తర్వాత ప్రతి ఏటా 15 మందిని నియమించడానికి ప్రభుత్వం అంగీకరించింది. మరి 15 మంది బోనఫైడ్ షిడ్యూల్ కులాలకు కూడా ప్రభుత్వం అంగీకరించిందని ప్రకటన తెలియచేసింది.

సాహిత్యవేత్తలు పాల్గొంటున్నారు.

ఈ సందర్భంగా యువతీ యువకులకు, బాలబాలికలకు వేరు వేరుగా వక్తృత్వం పోటీలను కూడా నిర్వహిస్తున్నారు.

తుమ్మపాల గ్రామంలో ఇందిర కాలనీ

విశాఖ జిల్లా కలెక్టరుచే ప్రారంభోత్సవం

విశాఖపట్టణం, నవంబరు 13—ఇక్కడకు 30 కిలోమీటర్ల దూరంలో వున్న తుమ్మపాల గ్రామంలో 36 ఇళ్ళతో నిర్మించిన "ఇందిరా సహకార హరిజన కాలనీ"కి విశాఖజిల్లా కలెక్టరు శ్రీ ఎస్.ఎస్. అవంటు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

సబ్బవరం సమితిలో 250 ఇళ్ళతో మరొక కాలనీ నిర్మించినట్టుకూడా ఆయన చెప్పారు.

ఇప్పటికే ఇళ్ళు కలిగివుండి, తిరిగి బినామీ కేటాయింపులు జరిగితే అవి రద్దు చేస్తామని ఆయన అన్నారు.

సహకార రిక్షా సొసైటీ, సహకార పాల సొసైటీలకు కలెక్టరు భార్య శ్రీమతి శాంతి అవంటు ప్రారంభోత్సవం చేశారు.

ప్రజలు ప్రభుత్వ సహాయం కోసం వేచి చూడకుండా, తమకు తాము సహాయం చేసికోవాలని సబ్బవరం సమితి అధ్యక్షులు శ్రీ అప్పల నాయుడు విజ్ఞప్తి చేశారు.

అందరు హరిజనులకు పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని శ్రీ కె. గోవిందరావు విజ్ఞప్తిచేశారు. నియ్యం.పంచదారసరఫరాకు కొత్తగా పద్దతి ప్రవేశపెట్టవలసిందిగా ఆయన కలెక్టరును కోరారు.

విశాఖపట్నం ఫుడ్ అడ్వయిజరీ కమిటీ విజ్ఞప్తి

ఆహారధాన్యాల కేటాయింపు విషయంలో జంటనగరాలతో సమానంగా విశాఖపట్నాన్ని కూడా పరిగణించాలనివిశాఖ ఫుడ్ అడ్వయిజరీ కమిటి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

డిసెంబరులో మూడువేల టన్నుల ముడి నియ్యం సప్లయి చేయాలని కూడా కమిటీ

రెడ్‌క్రాస్ డ్రా వాయిదా

ఉత్తర భారతదేశములో అనేక రాష్ట్రములలో అసాధారణ వరిస్థితులు వుండుటం మూలంగాను, మరియు అక్కడి లక్కీ డ్రాగ్ టిక్కెట్లు కొన్ని అమ్మకందార్ల వద్దకి మూలంగాను చండీఘర్ రెడ్‌క్రాస్ డ్రాయింగ్‌వద్ద 15-11-1972వ జరగవలసిన డ్రా 15-1-1973 నాటికి వాయిదా వేయుటకు ది హర్యానా స్టేట్ రెడ్‌క్రాస్ లక్కీ డ్రాగ్ ఫండ్ కమిటీవారు తీర్మానించిరి.

రాబోవు కొద్ది వారాలలో టిక్కెట్ల అమ్మకమునకు వారికి ఇది ఉపయోగపడును.

ఇందువలన అసౌకర్యము కలుగువారికి మా విచారము చెలియచ్చుచున్నాము.

సం/-.....

ఆర్గనైజింగ్ సెక్రటరీ,

హర్యానా స్టేట్ రెడ్‌క్రాస్, చండీఘర్.

బ్రహ్మాండమైన పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు – మీరు బహుమతిని గెలుపొందగలరు.



మొదటి బహుమతి : ఒక న్యూఢిల్లీ వెస్పా లేక అల్విన్ రిఫ్రిజిరేటర్. 2వ బహుమతి : ఒక చేపు రికార్డరు. లేక ఆటోమాటిక్ కెమెరా లేక టేపురికార్డరు. 3వబహుమతి: (100) టోయో జపాన్ మాదిరి తయారీ 8 బ్యాండ్ ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్లు దర రు. 275/-. 4 వ బహుమతి : (10)టోయోజాపానియర్ జపాన్ మాదిరి తయారీ 3బ్యాండ్ ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్ దర రు. 250/—

మీరు చేయవలసినది

11 (పదకొండు)నుంచి 26 (ఇరువది ఆరు) వరకు గల అంకెలను పై గడులలో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటు కూడినా మొత్తము 74 (డెబ్బది నాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించి పూరించవలయును.

ఎంట్రెన్స్ ఫీజు : ఎంట్రీ ఫీజు లేదు. ఇది ఒక పాప్యులారిటి పోటీ మాత్రమే

ఆఖరిపోస్టింగ్ తేదీ: 30-11-72 ఫలితం తేదీ: 5-12-72

పహోయిమము కొరకు 70 మొత్తముగల నమూనా.

14	10	21	25
17	23	12	18
19	13	22	16
20	24	15	11

పోటీకి నిబంధనలు : (1) పాలా భాగితము ఉపయోగించాలి. (2) పవరణలు, దిద్దుడు కల ఎంట్రీలు అంగీకరించబడవు. (3) ప్రమోటర్ల తీర్మానము అంతిమమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది ఒక ముఖ్యమైన వరతు.(4)ఎంట్రీలయొక్క క్రమము మా ఆఫీషియల్ పీడ్లు కొల్యూషన్‌తో పరిపోల్చి అచ్చితంగా చూడబడును. సగటుగా బహుమతి యివ్వబడదు. (5) మొదటిబహుమతి : (1) ఆఫీషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడినదానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి : (1) పైన అడ్డముగావున్న మూడు వరుసలలో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి : (100) మా ఆఫీషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా, సంఖ్యతోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (కి) వాగ్దాన బహుమతి : ప్రమోటర్లకు సంతృప్తికరంగా కనుగొన్న వది (10) మంది ఎంట్రెంట్స్‌కు ఇవ్వబడును. (9) గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజీ, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించాలి. (10) 3 మరియు 4 వ బహుమతులు పొందినవారుకూడా పైన తెల్పిన షరతులతో కూడా ట్రాన్సిస్టరు ఆరీడులో సగం చెల్లించాలి. మరియు మా విజిందనలకు, చరతులకు లోబడి వుండాలి. (11) ఫలితము ప్రకటించినపెంటనే–లైసెన్సు ఫీజు వగైరాలు డిమాండ్ చేయబడుగాను విజేతలకు పుస్తకం పంపబడును. (12) ఫలితములకు పైనబడి పోస్టల్ ఖర్చులు పంపవలెను. (13) ఆంగ్ల మరియు ఇంగ్లీషులో లేదా హిందీలో వ్రాయాలి. (14) ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. (15) కటింగ్ లేక విజిందనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకోండి.

Director-Contest Department :

PARKER AGENCIES

P. O. BOX 1279. DELHI-6.

"18 ఎకరాలకు లోపు సీలింగ్ నిర్ణయించినా హర్షిస్తాము"

లోకసభలో మంత్రి శ్రీ షిండే ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 13— కేంద్ర భూ సంస్కరణల సంఘం నిర్ణయించినట్టు భూ కమతాల పరిమితిని రాష్ట్ర ప్రభుత్వాలు 18 ఎకరాలకన్నా తక్కువ పెడితే కేంద్ర ప్రభుత్వం హర్షింపగలదని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ షిండే నేడు లోకసభలో తెలిపారు.

ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానంగా మంత్రి పై విధంగా చెప్పారు.

మైసూర్ భూ సంస్కరణల సవరణ బిల్లు రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగినదని, వచ్చే శాసనసభ సమావేశంలో మరింత చర్చ జరగగలదని ఆయన శ్రీయుతులు సంపన్నగౌడ్, లక్కప్ప ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

ఇంతవరకు బిల్లులోని అంశాలపై ఎట్టి వివాదమైనా వున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఇంతవరకు వర్తమానం పంపలేదని శ్రీ షిండే అన్నారు.

పోతే 18 ఎకరాలకన్నా తక్కువ సీలింగ్ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించివుంటే కేంద్రం అభ్యంతరం చెప్పజాలదని, విజ్ఞానికి అట్టి చర్య ఏ రాష్ట్రమైనా తీసుకుంటే హర్షింపగలదని శ్రీ షిండే అన్నారు.

ప్రయివేట్ విద్యాసంస్థల స్వాధీనం సమస్య

దేశంలోని ప్రయివేట్ విద్యా సంస్థలను స్వాధీనం చేసుకొనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని నేడు లోకసభలో విద్యా మంత్రి చెప్పారు.

మురికివాడల ఉద్ధరణ

11 నగరాలలో మురికివాడల సముద్ధరణను ఈ ఏడాదిలో అభివృద్ధి పథకం అమలుజరిపేందుకు కేంద్రం 20 కోట్ల రూపాయలు మంజూరు చేసినదని, కేంద్ర గృహనిర్మాణశాఖ సహాయమంత్రి శ్రీ చవ్హాన్ లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సిద్ధార్థరేపై యంగటర్క్ విమర్శ

గుత్త సంస్థల వ్యాప్తిని సమర్థించినందుకు

న్యూఢిల్లీ, నవంబర్ 13— గుత్త సంస్థల విస్తృతి అవసరమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్ రే చేసిన ప్రకటనపట్ల కాంగ్రెస్‌లోని యంగ్‌టర్క్స్ వాయిదాపడ్డ శ్రీ చంద్రశేఖర్ విన్న "విస్మయం" వెల్లడించారు.

శ్రీ సిద్ధార్థ శంకర్‌రే అభిప్రాయాల గురించి మీరేమనుకొంటున్నారని విలేకరులు శ్రీ చంద్రశేఖర్‌ను ప్రశ్నించారు.

శ్రీ చంద్రశేఖర్ ఇలా అన్నారు : "గుత్త సంస్థల వ్యాప్తి నిరోధక చట్టం లక్ష్యాలను శ్రీ రే అర్థం చేసుకోనట్టు కనబడుతున్నది."

చట్టం లొసుగులను మాత్రమే పెరకడం ఉద్దేశమైతే, అది పార్లమెంటు ఉద్దేశానికి, కాంగ్రెసు పార్టీ తీసుకున్న వైఖరికే విరుద్ధం కాగలదని ఆయన అన్నారు.

హరికథాపాఠశాల, కపిలేశ్వరపురం

భరత కళాప్రపూర్ణ శ్రీ నటరాజ రామకృష్ణగారి పర్యవేక్షణలో శ్రీ కపిల వీరదాసు గారిచే తూర్పు గోదావరి జిల్లా కపిలేశ్వరపురంలో నిర్వహింపబడును. శిక్షణకాలము మూడు సంవత్సరములు. ఈ పాఠశాలలో ప్రవేశం పొందిన అభ్యర్థులకు ఉచిత భోజన వసతి సదుపాయములు గలవు. దిగువ పేర్కొనిన అర్హతలు గలిగిన శ్రీ పురుషుల నుండి దరఖాస్తులు పూర్తి వివరములతో ఈ క్రిందివారికి 30-11-72 తేదీలోగా చేరునట్లు పంపవలయును.

కనీస అర్హతలు :

1) తెలుగుభాషావాఙ్మయములో ప్రవేశము
2) సంగీత స్వరజ్ఞానము
3) సంస్కృత భాషా పరిచయము
4) వయస్సు 15–25 సంవత్సరములు

తన్నీరు బుల్లెయ్య,
నవభారతి గురుకులము, రాజమండ్రి

స్క్రాప్ అయిరన్ కంప్రెయిడింగ్ అన్‌సర్వీస్‌ఐబుల్ స్టోన్ క్రషర్స్ E/m No. 42422 మరియు 6831 పెట్రిక్ బస్సులు–10. డిస్పోజల్ నేయుట కొరకు A G E E/m నెం. 3 ఎయిర్‌పోర్ట్ అకాడమీ (ప్రాజెక్టు) సికింద్రాబాద్–3 ఆఫీసునుండి 27.11.1972 తేదీ గం 10.30 లకు వేలము నిర్వహింపబడును. అమ్మకపు వరతులు మరియు వివిందనలతోనహా వివరములు పై ఆఫీసునుంచి పనిచేయు ఏరోజైనా పొందవచ్చును.

Davp-683 (796)/72.

ఆకాలీ నాయకుని మృతికి లోకసభ సంతాపం

మరి ఎనమండుగురుసభ్యులకు, మాజీ సభ్యులకు శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, నవంబర్ 13— ఇటీవల అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్, మరి నలుగురు లోకసభ సభ్యుల, నలుగురు మాజీ సభ్యుల మృతికి నేడు ప్రారంభమైన శీతాకాలపు సమావేశంలో లోకసభ సంతాపం ప్రకటించింది.

స్పీకర్ శ్రీ ఫిల్లాన్ ప్రకటన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ప్రతిపక్ష నాయకులు, వీరు దేశానికి చేసిన సేవల గురించి ఉగ్గడించారు. మరణించిన వారి పట్ల గౌరవ సూచకంగా సభ్యులు ఒక నిమిషం మౌనం పాటించారు.

ఎన్నడూ లోకసభ సభ్యులు గాని సంత్ ఫతేసింగ్ లాంటి వారి మృతికి సంతాపం తెల్పడం చాల అరుదైన చర్య.

ఇటీవల మరణించిన లోకసభ సభ్యులు, మాజీ సభ్యులు :– శ్రీయుతులు సి. సి. దేశాయ్, స్వామి రామానందతీర్థ, శివ చంద్రిక, ఎం. రాజాంగం ((వస్తుతనభ్యులు) శ్రీయుతులు జగన్నాథదాస్, మను సుబేదార్, ఆర్. ఎస్. విద్యార్థి, ఆర్. శంకర్.

రాజ్యసభలో

ఇటీవల మరణించిన సంత్ ఫతేసింగ్, దాలకృష్ణ గుప్త, మరి నలుగురు మాజీ సభ్యులపట్ల రాజ్యసభ నేడు సంతాపం ప్రకటించింది.

గుండె జబ్బుల నిపుణుడు బెర్నార్డ్‌కు అవార్డు

టెల్‌అవీవ్, నవంబర్ 13— గుండె జబ్బుల నిపుణుడు క్రిస్టియన్ బెర్నార్డ్‌కు విన్న వెరెటీ ఇంటర్నేషన్ అనే అంతర్జాతీయ సంస్థ అవార్డు అందచేశారు.

ఈ సంస్థ ఇజ్రాయిలీ విభాగం అయిదవ వార్షికోత్సవాల సందర్భంగా ఈఅవార్డు ఇచ్చారు.

దేశంలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుదల

ఆంధ్రప్రదేశ్‌లో 3,60,662 మంది ఉద్యోగం లేని విద్యావంతులు

న్యూఢిల్లీ, నవంబర్ 13— ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలలో నమోదుచేయబడిన పేర్ల సంఖ్యనుబట్టి విద్యావంతులలో నిరుద్యోగం పెరుగుతున్నట్టు కనపడుతున్నది.

ఈ ధోరణికి విరుద్ధంగా వున్న రాష్ట్రాలు కేరళ, గుజరాత్ మాత్రమే. ఇక్కడ నిరుద్యోగుల సంఖ్య కొద్దిగా తగ్గినట్టు కనపడుతున్నది.

యు.ఎస్.ఐ. జరిపిన ఒక సర్వే ప్రకారం మహారాష్ట్ర, బీహార్, మైసూర్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో నిరుద్యోగులసంఖ్య పెరిగింది.

పశ్చిమ బెంగాల్‌కు సంబంధించిన లెక్కలు అందలేదు. ముందు తమ అనుమతి తీసికొనకుండా లెక్కలు బయటపెట్టరాదని ప్రభుత్వం ఆదేశించినట్టు అధికారులు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలాఖరుకు పేర్లు నమోదుచేసుకున్న నిరుద్యోగుల సంఖ్య 3,60,662. వీరిలో షెడ్యూల్డ్ కులాలవారు 25,830 మంది, షెడ్యూల్డ్ తెగలవారు 1701. మంది స్త్రీలు 36,147 మంది.

నిరుద్యోగుల సంఖ్య పెరుగుదలపై వ్యాఖ్యానిస్తూ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు, ప్రభుత్వ రంగం సంస్థలలో ఖాళీలు తగినంతగా లేకపోవడం దీనికి ఒక కారణం కావచ్చునని అన్నారు.

ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నవారిలో ముగ్గురు డాక్టర్. డి. లు, 2894 మంది పట్టభద్రులైన ఇంజనీర్లు 60 మంది పోస్టు గ్రాడ్యుయేట్స్, 1619 మంది వైద్య పట్టభద్రులు. 23 మంది మెడికల్ పోస్టు గ్రాడ్యుయేట్స్ వున్నారు. వీరుకాక, అర్జన్ సైన్సు, కామర్స్‌లలో 4763 మంది పోస్టు గ్రాడ్యుయేట్స్, వ్యవసాయ శాస్త్రంలో 70 మంది పోస్టుగ్రాడ్యుయేట్స్, 719 మంది గ్రాడ్యుయేట్స్ వెటర్నరీ సైన్స్‌లో 39 మంది పట్టభద్రులు ఉద్యోగం కోసం ఎదురు చూస్తూ వున్నారు.

దారి మళ్ళించబడిన విమానంప్రయాణీకులు ఫ్లారిడా తిరిగిరాక

మియామి (ఫ్లారిడా), నవంబర్ 13— దారి మళ్ళించబడిన డిసి–9 విమానంలోని 30 మంది ప్రయాణీకులు 28 గంటల నిర్బంధము తరువాత క్యూబానుంచి నిన్న ఇక్కడికి తిరిగివచ్చారు.

హవానాలో మంచుకండిన రన్‌వేపై సురక్షితంగా విమానాన్ని దించిన పైలట్‌ను ప్రయాణీకులు ప్రశంసించారు.

విమానం మళ్ళించినవారి కాల్పులకు గురి అయిన సహ పైలట్‌ను మరి ముగ్గురు ప్రయాణీకులను ఆస్పత్రికి తరలించారు.

మరి 2,500 మంది ఆసియన్ల అయోమయ స్థితి

జనీవా, నవంబర్ 13— ఇప్పటికీ ఉగాండాలో మరి 2,500 మంది ఆసియన్లు స్థిర నివాసం అంటూ ఏదీ నిర్దిష్టంగా ఎన్నుకోవడం జరగలేదు. ఈ విషయం జనీవాలో వున్న యూరోపియన్ ప్రవాస వ్యవహారాల ప్రభుత్వ స్థాయిసంఘం ప్రతినిధి చెప్పారు.

ఈ సంఘం 1951 లో ఏర్పడింది. ఇంతవరకు ఉగాండా నుంచి ఈ సంఘం పౌరసత్వంలేని 4,500 మంది ఆసియన్లను తరలింపుకు ఏర్పాట్లు చేసిందని ఆయన చెప్పారు.

గంధర్వకోటెయి విదేశీకవర్గంనుంచి తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికైన శ్రీ దురై గోవిందరాజన్ అన్నా డి. ఎం. కె లో చేరినట్టు మద్రాసు వార్త.

విపణి వీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, నవంబరు 13—

పెండి 1 కి. గ్రా.	520.00
పెండి 10 గ్రా.	5.25

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	560.00
పాలకొల్లులో	530.00
అమలాపురంలో	520.00

బియ్యం

అక్కుపు	100 కి. గ్రా	125.00
నెంబర్లు		159.00

ధాన్యం

అక్కుపు	100 కి. గ్రా.	82.00
నెంబర్లు		93.33

అపరాలు

కందులు	170.00
మినుములు	234.00
పెసలు	220.00
శనగలు	142.00
పచ్చశనగ నూనె	516.00
ధనియాలు	160.00

మద్రాసు మార్కెట్టు

(ప్రీపెనింగ్)

మద్రాసు, నవంబరు 13—

వేరుశనగపప్పు	175.00
వేరుశనగనూనె	452.00
వేరుశనగపిండి	62.50
ఆముదంనూనె	430.00

లెటర్ బాంబు పట్టివేత

గ్లాస్గో (స్కాట్లాండ్), నవంబరు 13— ఇండియాలో తయారైన మరొక లెటర్ బాంబు నిన్న ఇక్కడ దొరికింది. యూదు వర్తకుల అపరణలో తనిఖీచేస్తుండగా పోలీసులకు దొరికింది.

ఇంతవరకు యూదులకు లేదా యూదులతో సంబంధం వున్న వాణిజ్య సంస్థలకు పంపగా పట్టుబడిన లెటర్ బాంబులలో ఇది రెండవది.

★ సినిమా ప్రకటనలు ★

తప్పక చూడండి!

శ్రీలక్ష్మీప్రొడక్షన్స్
పాపం పసివాడు
దర్శకత్వం: రంగులబాబు
విరామచంద్రరావు
నిర్మాత: B.A. సుబ్బారావు
ఎ.పూర్ణచంద్రరావు
సంగీతం: ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం
సాహిత్యం: ఆత్రేయ
లక్ష్మీ పిక్చర్స్
LAKSHMI PICS

శ్రీమహేశ్వరీ మూవీస్
మోయింటి పేలుగు
విజయ్
నిర్మాత: పైడిశెట్టి
పూర్ణిమా

17 వ రోజు పండంటి కాపురం
కృష్ణ, విజయనిర్మల, జగపతిబాబు, నూతన పరిచయం
నిర్మాత: జి.సూర్యనారాయణరావు
దర్శకత్వం: పి.చంద్రశేఖర్ రెడ్డి
సంగీతం: సత్యం
ఫొటోగ్రఫీ: మార్కస్ బార్లే

నువు నన్ను నిజంగా ప్రేమించావా-లేకపోతే విచిత్రబంధం సినిమాలో సంధ్యలా నటిస్తావా?

అందరూ చూడవలసిన ఈస్ట్‌మన్ కలర్ చిత్రం

అన్నపూర్ణ ఆర్ట్ పిక్చర్స్ | విచిత్రబంధం

పిల్లలకి మీ ఉత్తమ సంరక్షణలో పెరిగి పెద్దవారయ్యే అధికారం వుంది

కుటుంబ నియంత్రణ పద్ధతులని శ్రద్ధగా పాటించి, పిల్లల మధ్య ఎడం ఉన్నప్పుడు పిల్లలకి మీరు ఉత్తమ సంరక్షణ కల్పించగలుగుతారు. ఒక బిడ్డ నాలుగు, అయిదు, లేదా ఆరు సంవత్సరాల వయసుగా, లేదా దాటికగా పెరిగేదాకా శ్రద్ధచూపి, పరో బిడ్డ గురించి ఆ తరువాత ఆలోచిస్తే ఆనంద దాయకంగా వుండదా?

అప్పుడు మీ పిల్లలు దృఢంగా, అందంగా పెరిగి పెద్దవారయి, పెద్ద పెద్ద పనులు చేస్తూ, సమాజానికి సహాయ పడుతూ వుంటే, బహుశా అది మరింత సంతోషాన్ని యిస్తుంది. జీవిత సాఫల్యత అనుభూతి మీకు లభిస్తుంది.

కుటుంబ సంక్షేమ పథక వైద్యకేంద్రాలు.

davp 72/374

ఆకాశవాణి

బుధవారం, నవంబర్ 15

విజయవాడ

ఉ॥ 6.55 ప్రసార విశేషాలు. 7.15 లలిత సంగీతం. 7.20 వార్తావ్యాఖ్య. 7.30 క్లారినెట్. వేణువు : విలయవిద్వాంసులు. 7.45 హిందీపాఠం. మ॥ 12.05 ఎస్. వి. గోవిందాచారి. సా॥ 6.20 లలిత సంగీతం : టి. పూర్ణచంద్రరావు. 7.15 హెచ్చు పంట దిగుబడులకు నీటి కాలువలు : ప్రసంగం : ఎస్. వెంకట్రామయ్య. 7.45 వార్తా వాహిని. 8.00 దశావతారగ్రహం కథానిక. రచన : ప్రభావ లక్ష్మీనారాయణశాస్త్రి. 9.15 చిత్తూర్ సుబ్రహ్మణ్యం పిళ్లై రేవతీ రత్నస్వామి వరగ్రంథం. అన్నవరపు రామస్వామి : వయొలిన్. దండిమూడి రామమోహనరావు : మృదంగం. అన్నవరపు గోపాలం : ఘటం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6.04 కార్యక్రమ వివరణ. 7.15 గానసుధ : ఎం. బాలమురళీకృష్ణ. 8.20 మందా వనజ. మ॥ 11.45 ఉన్నత పాఠశాలకు : మన ఆర్థిక నీతి. పరిక్రమణ రూపకం : రచన : వి. హెచ్. రెడ్డి. 1.10 చిత్రసీమ. 1.30 మహిళాసమాజం. సా॥ 8.15 చిత్రగీతావళి. 8.30 లలిత సంగీతం : ఎస్. సావిత్రి. 8.45 చేతనాకేతనం–రూపకం : రచన : జె. బాపురెడ్డి.

హైదరాబాద్ — బి

ఉ॥ 7.02 కార్యక్రమావళి. 7.20 తరుణ తరంగిణి. 7.50 విశ్వవిద్యాలయం విద్యార్థులు (ఆంగ్లం). 8.10 కర్ణాటక సంగీతం. 8.25 చిత్రసీమ. 8.50 ఉర్దూలో వార్తలు. 9.00 పిల్మీగానే. 9.30 ప్రసార సమాప్తి. మ॥ 2.00 హసన్ మహమ్మద్ : కాష్ఠాతరంగ్. 2.10 హిందీలో వార్తలు. 2.20 పిల్మీగానే. 2.30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ). 2.50 శాస్త్రీయ సంగీత్. సా॥ 5.30 హిందూస్థానీ సంగీతం. 5.45 పిల్మీగానే. 6.40 ఆంగ్లంలో గోష్ఠి. 7.05 సాహిత్య సంగీతం. 7.20 పజ్లెట్టు : సమర్పణ : హైదరాబాద్ కళామిత్ర సాంస్కృతిక సంఘం. 8.35 ప్రాన్ పెంటులో వేణు. 9.30 హసన్ మహమ్మద్.

మద్రాస్ — ఎ

ఉ॥ 6.30 కార్యక్రమ వివరణ. 6.35 సంగీతామృతం : ఎం. బాలమురళీకృష్ణ. 7.25 ఎం. ఎం. దండపాణి దేశికర్. 7.45 ఆర్. వెంకట్రామన్ : వీణ. 9.04 చిత్రగానం. మ॥ 11.30 ఉన్నత పాఠశాలలకు (ఆంగ్లం). 12.04 టి. పార్థసారథి : వయొలిన్. 12.50 పెల్లిరై : ఎస్. కృష్ణన్. 1.30 బి. సీతారామశాస్త్రి : గాత్రం. 2.10 ప్రాథమిక పాఠశాలలకు. 2.30 టి. పార్థసారథి : వయొలిన్. సా॥ 5.04 పి. వంజులం : గాత్రం. 9.45 గీత్ : వంకట్ మల్లిక్.

మద్రాస్ — బి

ఉ॥ 7.45 రవీంద్ర సంగీత్. మ॥ 1.04 పాశ్చాత్య సంగీతం. సా॥ 6.30 తక్కిండి తర్వాత–నాటిక. రచన : రాహుల్ వెంకట సత్యనారాయణరావు. 8.15 ఎస్. రమణి : వేణువు. 9.15 స్పాట్‌లైట్. 9.30 పాశ్చాత్య సంగీతం.